# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త
శనివారం 27, జులై 2024 16 పేజీలు


## సైనికుల త్యాగాలను ఎప్పటికీ స్మరించుకోవాలి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

2లో..

# ఏటయ్యిందె గోదారమ్మ...
# ఎందుకు మాకీ ఉలికి పాటు..



## నీ దోబూచులాట

రెండవ ప్రమాద హెచ్చరిక మళ్ళీ జారీ

ఉరుకులు, పరుగులు పెడుతున్న అధికార యంత్రాంగం

2 లో..

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలో గోదావరి దోబూచులాడుతుంది. ఎడతెరిపి లేకుండా ఎగువన కురుస్తున్న వర్షాలకు నిండుకుండలా ప్రవహిస్తున్న గోదావరి ఈ నెల 23వ తేదీన రాత్రి 11 గంటల వరకు కూడా రెండవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహరించింది. బుధవారం ఉదయం లోపు క్రమంగా తగ్గుముఖం పట్టి ఉదయం 3.51 గంటలకు 47.90 అడుగులకు చేరుకోవడంతో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకుని ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా గోదావరి మళ్లీ క్రమేపీ పెరుగుతూ గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు 48 అడుగులకు చేరుకోవడంతో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో హమ్మయ్య అనుకున్న యంత్రాంగం ఉరుకులు, పరుగులు పెట్టారు. క్షేత్రస్థాయిలో అధికారులు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల వరకు రెండవ ప్రమాద హెచ్చరిక అమలులో ఉండడంతో అర్ధరాత్రి 2 గంటల సమయంలో గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతూ వచ్చింది.

## ఇంటి దొంగను పట్టుకున్న
# పోలీసులు

సంయుక్తంగా కేసును చేదించారు

ఆపరేషన్ ముసుగులో పాత నేరస్థుడు

21లక్షల బంగారు వస్తువులు రికవరీ

నగర ఏసీపీ రమణమూర్తి



2లో..

**క్రైం ఖమ్మం, ప్రభాతవార్త:**
జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లను పగలగొట్టి దొంగతనానికి పాల్పడి అనుమానస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.




## సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం, జులై 26, ప్రభాతవార్త:**

సైనికుల త్యాగాలను ఎప్పటికి స్మరించుకోవాలని వారి సేవలను మనసులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఫ్రీడం పార్క్‌లో చేపట్టిన కార్గిల్ విజయ్ దివస్‌లో కలెక్టర్ పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఎలా వచ్చిందో మర్చిపోతున్నామని ఆనాడు 1877లో సైన్యంలోని భారతీయులు,మనం బ్రిటిష్ వాళ్లతో ఉండం, మన దేశం తెచ్చుకుంటాం అనే కీలక నిర్ణయం తీసుకోవడంతో మనకు 1947లో స్వాతంత్ర్యం వచ్చిందని ఆ సమయంలో సైన్యం లేకుంటే స్వాతంత్ర్యానికి ఇంకో 10-15 సంవత్సరాలు పట్టేదని అన్నారు. మనం ప్రశాంతంగా ఉండి, అభివృద్ధి పథంలో వెళుతున్నామంటే సరిహద్దులో మన హద్దుల్ని కాపాడే సైనికుల వల్లేనని ఆయన తెలిపారు. కుటుంబాలకు దూరంగా, మనకోసం హద్దుల్లో చలికి, ఎండకి లెక్కచేయక కాపలాకాస్తున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. భారత దేశ సరిహద్దులో 25 సంవత్సరాల క్రితం మన సైన్యం అధికారులు, జవాన్లు ప్రాణాలకు తెగించి పోరాడి, ప్రాణాలు సైతం పోగొట్టుకొని దేశానికి కార్గిల్ యుద్ధ విహాయాన్ని అందించారని, కార్గిల్ విజయ్ దివస్ ఈ జులై 26తో రజతోత్సవం జరుపుకుంటుందని ఆయన అన్నారు. మాజీ సైనికులు, సైనికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, ఎన్సిసి లెఫ్టినెంట్ కల్నల్ నవీన్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు సుబేదార్ మేజర్, మహబూబూబ్ సుభాని, జనరల్ సెక్రటరీ పి.కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ ఏ.సురేష్‌బాబు, వింగ్ కమాండర్ సురేంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ఉరుకులు, పరుగులు పెడుతున్న అధికార యంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి..)

గోదావరి నీటిమట్టం 48 అడుగుల దిగువకు చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. క్రమక్రమంగా తగ్గుతూ వచ్చిన గోదావరి శుక్రవారం సాయంత్రం 4 గంటలకు 46.80 అడుగులకు చేరుకుంది. ఇంకా గోదావరి తగ్గుముఖం పడుతుందిలే అనుకుని మళ్ళీ ఆశలు పెంచుకున్న అధికారులను, ప్రజలను నీట్టిమట్టం సాయంత్రం 5 గంటలకు 47 అడుగులు చేరుకుంది. మళ్ళీ క్రమక్రమంగా పెరుగుతూ రాత్రి 9.15 గంటలకు 48 అడుగులు చేరుకోవడంతో జిల్లా కలెక్టర్ మరలా రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రజలు గోదావరి ప్రవాహాన్ని అంచనా వేయలేక అయోమయానికి గురవుతున్నారు. రెండవ ప్రమాద హెచ్చరిక జారీ కావడంతో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లోతట్టు ప్రాంతాలలో ప్రజలు ఎవ్వరూ ఉండకూడదని సూచనలు ఇచ్చారు. క్రమంగా గోదావరి పెరుగుతున్న కారణంగా పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంత ప్రజలు అదికారుల సూచనల మేరకు రావాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో వసతి సౌకర్యాలను పరిశీలించారు. భద్రాచలం పట్టణంలో అధికారులు విస్తృత పర్యటించి ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలు వాగులు దాటకుండా పోలీసులు భారీకేడ్లను ఏర్పాటు చేసి 24 గంటలు పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా గోదావరి దిగువ ప్రాంతాలైన కూనవరం, చింతూరు మండలాల ప్రజలు కుక్కునూరు ప్రాంత ప్రజలు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టంను అంచనా వేసుకుని భద్రాచలంకు రాకపోకలు కొనసాగిద్దాం అనుకుంటున్న తరుణంలో గోదావరి మళ్ళీ పెరిగి భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఏదేమైనా గోదావరి నీటిమట్టం పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు అధికార యంత్రాంగం పనుల్లో నిమగ్నమయ్యారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం సైతం భద్రాచలంలోనే ఉంటూ గోదావరి వరద పరిస్థితులను సమీక్షిస్తున్నాయి.

## మంత్రముగ్ధులను చేసిన హనుమాన్‌చాలీసా పారాయణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన టీటీడీహెచ్‌డీపీపీ పిలకా నాగేందర్‌రెడ్డి ఆద్వర్యంలో భద్రాచలం పట్టణానికి చెందిన స్వరరాగసుధ భజన బృందం కళాకారులు నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం పలువురు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. కోదాడ మండలం ఎర్రవరం గ్రామంలో గోళ్ళగుట్ట స్వయంభు ఉగ్రవీరనరసింహాస్వామి వారి దేవాలయంలో నిత్య అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం శుక్రవారం ప్రారంభం అయింది. ఆ కార్యక్రమానికి దుమ్ముగూడెం, భద్రాచలం కళాకారులు హాజరై హనుమాన్‌చాలీసాను పఠించారు. సుదూర ప్రాంతం నుంచి దేవాలయంలో సంకీర్తనలు, హనుమాన్ చాలీసా పఠించడం పట్ల దేవాలయ సిబ్బంది, భక్తులు భజన బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భజన బృందం అధ్యక్షురాలు జవ్వాది వరలక్ష్మి, కార్యదర్శి సునీత, రామలక్ష్మి, నాగమణి, సుశీల, అరుణ, మాధవి, ఝాన్సీ తదితర భజన బృందం పాల్గొన్నారు.



## అర్హులందరికి గృహజ్యోతి పథకం అమలు చేయాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**




తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకంలో భాగం గృహజ్యోతి ఒకటని, 200ల యూనిట్లు లోపు ఉ్న అర్హత కలిగిన ప్రతి తెల్లరేషన్‌కార్డుదారులందరికి ఉచితం అని ప్రభుత్వం తెలిపిందని, అవకవకలు జరిగి కరెంటు బిల్లు వచ్చినా కట్టవద్దని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలియజేశారని కావున ప్రజలు గమనించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి రామారావు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. విద్యుత్ అధికారులు ఆన్‌లైన్ అవ్వలేదు కాబట్టి బిల్లులు కట్టాలని, లేదంటే విద్యుత్ కనెక్షన్‌ను తొలగిస్తామని ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, అసలే ఏజెన్సీ ప్రాంతం, ప్రస్తుతం వర్షాకాలంలో గోదావరి ముంపు ప్రాంతం కావడం వలన విషసర్పాలు, దోమలు జ్వరవిహారం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన చెందారు.

కావున ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ సమస్యకుపరిష్కారం చూపించాలని, తక్షణమే విద్యుత్ అధికారులతో చర్చించి ఏజెన్సీ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## జిల్లా వ్యాప్తంగా వనమహోత్సవ సన్నాహాలు

### డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య

**రఘునాథపాలెం, జులై 26, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయితిలో వనమహోత్సవానికి సన్నాహాలు చేస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కె.సన్యాసయ్య వెల్లడించారు. శుక్రవారం రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ అధికారులు సిబ్బందితో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితిల్లో వనమహోత్సవ ప్లాంటేషన్, హార్టి కల్చర్ క్రింద ప్లాంటేషన్ చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వనమహోత్సవాల పెంపు లక్ష్యం దిశగా ప్రతి ఒక్కరు కార్యచరణ రూపొందించుకోవాలన్నారు. వి.వెంకటాయపాలెం గ్రామం పంచాయితిలోని ఐడిఓసిలో ఇంకుడుగుంతల నిర్మాణం తదితర అంశాలపై సమావేశంలో సిబ్బంది వారిగా రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అశోక్‌కుమార్, ఏపివో పద్మానాయుడు, ఈసి దీపక్ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి దొంగను పట్టుకున్న పోలీసులు



(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం నగరంలోని త్రిటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నగర ఏసిపి ఎస్వి రమణమూర్తి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మంనగరంలోని రామాలయం విధి పాండురంగాపురం ప్రాంతంలో నివశిస్తున్న సంపటి ఉమా ప్రసాద్ మొత్తం 7కేసుల్లో అతను దొంగలించిన సొమ్ము నుండి 29తులాల బంగారం వాటి విలువ సుమారు 21లక్షలు రికవరి చేసి అరెస్ట్ చేశారు. సారథినగర్‌లో జూన్ 20వ తేదిన రాత్రి వేళ ఫిర్యాదుదారుడు ఇంటికి తాళం వేసి తిరిగి 25వ తేది ఇంటికి వచ్చి చూసుకోగా ముందు తలుపులు పగలగొట్టి పడకగది అల్మార్‌లోని బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించిన ఘటనలో త్రిటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో సిసిఎస్ ఖమ్మం సిబ్బంది త్రిటౌన్ సిఐ దోమల రమేష్ తన బృందంతో కలిసి పాత నేరస్తులపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఉమా ప్రసాద్ అనే అతను అనుమానస్పదంగా తిరుగుతుండగా అతని పట్టుకొని విచారించిన నేపథ్యంలో అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసుతో పాటు ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్‌లో 2 కేసులు, వైరా పోలీస్ స్టేషన్‌లో 2 కేసులు, ఖమ్మం టూటౌన్ పరిధిలో 3 కేసులు, ఖమ్మం త్రిటౌన్ కేసులో 1కేసులో దొంగతనానికి పాల్పడినట్లు నేరస్థుడు అంగీకరించాడు. సిసిఎస్ పోలీసులు, త్రిటౌన్ పోలీసులు ఉమ్మడిగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఉమా ప్రసాద్ గాంధీచౌక్ నందు అనుమానస్పద స్థితిలో తారసపడడంతో పోలీసులు వెంటపడి అతన్ని అదుపులోకి తీసుకోవడంతో కేసును ఎట్టకేలకు చేదించాడు. తక్కువ వ్యవదిలోనే కేసును పసిగట్టి దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని కీలకంగా వ్యవహారించిన దర్యాప్తులో ఖమ్మంనగర ఏసిపి రమణమూర్తితో పాటు సిసిఎస్ ఎం.బోజరాజు, సిసిఎస్ సిఐలు బి.బాలాజీ, బి.రాజు, త్రిటౌన్ సిఐ డి.రమేష్ చేదించడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ కేసులో సిసిఎస్ సిబ్బంది బి.మంగిత్యా, ఎం.గజేంద్ర, ఎస్.శ్రీనివాస్, కె.సుధాకర్, కె.శ్రీనివాస్‌లను జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అభినందించారు.

## సీతమ్మసాగర్ భూ నిర్వాసిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### టీడీపీ మండల అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలో గోదావరి నదిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు వలన భూములు కోల్పోతున్న రైతు కుటుంబాలకు ఎకరానికి రూ.20లక్షలు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందేలా చర్యలు చేపట్టాలని దుమ్ముగూడెం మండలం టీడీపీ అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌లో రైతులకు కొంత మేలు చేసినా ప్రతి పంటకు బోనస్‌లు ప్రకటించాలని, భద్రాచలం డివిజన్‌లోని అత్యధిక శాతంగా పత్తి పండుతున్నా దుమ్ముగూడెం మండలంలో పత్తి యార్డ్‌ను పునఃరుద్దరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాలిపేరు ప్రాజెక్టు ద్వారా ఎడమ ప్రధాన కాలువ మరమ్మత్తులు చేపట్టాలని, ఎడమ కాలువ ప్రాజెక్టు ద్వారా ఉన్న ఆయకట్టు భూములకు రెండు పంటలు పండేలా ప్రభుత్వం నిధులు కేటాయించి చర్యలు తీసుకోవాలన్నారు. రైతు భరోసాపై ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి రూ.16వేలు నిధులు విడుదల చేయాలని, విడతల వారీగా కాకుండా రుణమాఫీని ఒకేసారి చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తల్లాడ అటవీశాఖ రేంజర్ అరవింద్ బదిలీ



*తల్లాడ, జులై 26, ప్రభాతవార్త*

తల్లాడ అటవీశాఖ రేంజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె.అరవింద్ మెదక్ జిల్లా నర్సాపూర్ రేంజర్‌గా బదిలీ కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేంజర్‌గా పనిచేస్తున్న ఉమ తల్లాడ రానున్నారు. 2018వ సంవత్సరంలో అరవింద్ తల్లాడ రేంజర్‌గా బాధ్యతలు స్వీకరించి ఆరు సంవత్సరాల పాటు సమర్థవంతంగానే విధులు నిర్వర్తించారు. ఒకప్పుడు తల్లాడ అటవీ శాఖ రేంజ్ పరిధి 12 మండలాలకు విస్తరించి ఉండగా దానిని ఐదు మండలాలకు కుదించగా అందులో తల్లాడ, ఏన్కూరు, కల్లూరు మండలాలు కీలకంగా అటవీ ప్రాంతంలో ఉండేవి. కొన్ని గ్రామాల్లో పోడు భూములపై ఘర్షణలు తారా స్థాయికి చేరగా రేంజర్‌గా వాటిని ఎదిరించి ఓ దశలో దాడులకు సిద్ధమైన పరిస్థితి నెలకొంది. అన్నారుగూడెం, గోపాలపేటకు చెందిన రైతులు కొందరు అటవీ భూములను ఆక్రమించుకోగా వాటిని జేసిబితో ట్రెంచ్ కొట్టించి రెవెన్యూ శాఖ అధికారులకు సవాల్ విసిరిన సంఘటన కూడా ఉంది. అలాగే కనకగిరి గుట్టలపై వాచ్ టవర్స్ నిర్మాణం పూర్తి చేయడంతో పాటు జంతువుల దాహార్తి తీర్చడం కోసం చెక్‌డ్యామ్‌లు, పెరికలేర్ ట్యాంకులు కూడా నిర్మించారు. వీఎస్ఎస్‌లతో సమర్థవంతంగా పనిచేయించడంతో పాటు వారి ద్వారా వచ్చిన లాభాలను కూడా లబ్దిదారులకు అందించడంలో సఫలీ కృతులయ్యారు. పెనుబల్లి మండలంలోని పులిగుండాల ప్రాజెక్టు వద్ద పర్యటకులను ఆకర్షించడం కోసం పాలపిట్ట టవర్ నిర్మాణం పూర్తి చేశారు. ఏన్కూరులో వెదురు డిపో ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా వేలం నిర్వహించారు. అలాగే బదిలీపై రానున్న రేంజర్ ఉమా కూడా అరవింద్‌కు ధీటుగా పనిచేసి, తల్లాడ అటవీశాఖ ప్రతిష్ఠ పెంచాల్సిన అవసరం ఉంది.

# ఉమ్మడి జిల్లా రైతాంగానికి జీవితాంతం రుణపడి ఉంటా: కొత్వాల






*పాల్వంచ, జూలై 26 - ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతులకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, పాల్వంచ సొసైటీ సభ్యులకు తన జీవితాంతం రుణపడి ఉంటానని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియామకం అనంతరం శుక్రవారం పాల్వంచలోని సహకార సంఘ కార్యాలయంలో సొసైటీ పాలకవర్గం సభ్యులు, డీసీసీబీ బ్యాంకు సిబ్బంది కొత్వాలను ఘనంగా సన్మానించారు. సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్, డైరెక్టర్లు కొత్వాలను శాలువ, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... పాల్వంచ సొసైటీ అధ్యక్షుడిగా గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్నానని, సొసైటీకి మూడు సార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని అన్నారు. ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్‌గా, ఇప్పుడు డీసీఎంఎస్ చైర్మన్‌గా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నానని అన్నారు. పాల్వంచ సొసైటీని తెలంగాణ రాష్ట్రంలోనే ద్వితీయ ఉత్తమ సొసైటీగా అవార్డు పొందామని కొత్వాల అన్నారు. తాను జిల్లా ఉత్తమ సొసైటీ అధ్యక్షుడిగా కూడా ఎంపిక అయ్యానని అన్నారు. పదవులు తనకు రావడానికి ఉమ్మడి జిల్లాలోని రైతులు సంపూర్ణ మద్దతు వల్లనే సాధ్యం అయిందన్నారు. ఇందుకు సహకరించిన ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, బ్యాంకు మేనేజర్ స్వప్న, సూపర్‌వైజర్ సురేష్, ఏవో శంభోశంకర్, సొసైటీ డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, సామా జనార్ధన్‌రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# మూకమామిడి ప్రాజెక్టుపై నిర్లక్ష్యం తగదు

## ఆయకట్టు రైతుల ఆవేదన





*ములకలపల్లి, జూలై 20 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మూకమామిడి ప్రాజెక్టుపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మూకమామిడి ప్రాజెక్టుకు ప్రమాదవశాత్తు ఏర్పడిన గండిని ఆయకట్టు రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టుకు గత మూడు నెలల క్రితం ప్రాజెక్టు కింద ఉండే కాలువ పూర్తిగా వర్షానికి కొట్టుకుపోయి పెద్ద గండ్లు పడ్డాయని దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళామని అన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు కూడా కలుసుకొని కాలువ బాగుచేయాలని తెలియజేశామని అయిన రైతుల గోస పట్టించుకోలేదని వాపోయారు. కనీసం ఎటువంటి పనులు ప్రారంభించిన పాపాన పోలేదన్నారు. మండలంలో గల వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న ప్రజాప్రతినిధులు మరియు అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఈ ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన పాజెక్టు కాలువకు మట్టిపోయడం ద్వారా ఆయకట్టు కింద ఉన్న వందలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు వలే ఎటువంటి పెద్ద ప్రమాదం జరగక ముందే అధికారులు తక్షణం స్పందించి ప్రాజెక్టుకు పడ్డగండిని పూడ్చాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు మెచ్చు వెంకన్న, ఫైదా కోటేష్, మెచ్చు రాజులు, కాక అబ్బాస్, సోడె రాజులు, కీసరి రాముడు, కుంజా పెద్ద రాముడు, సవలం పాపన్న, కృష్ణ, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిందితుడుపై కేసు నమోదు

*చింతకాని,జూలై 26, ప్రభాతవార్త :*

గంజాయి నింధితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకి తరలించామని షేక్ ఎస్ఐ నాగులమీరా శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో తన ఇంట్లో గంజాయి మొక్కల్ని పెంచుతూ గంజాయిని సైతం సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కిన నింధితుడు కందిమల్ల వెంకటేశ్వరరావుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

## విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 26 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే పోరాటాలు తప్పవని, 7.3 శాతం నిధులతో రాష్ట్ర విద్యారంగ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రశ్నించారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లో నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి వీరభద్రం మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం 2023-24 బడ్జెట్‌లో విద్యా రంగానికి 7.6 శాతం నిధులు కేటాయిస్తే 2024-25 బడ్జెట్‌లో కేవలం 7.3 శాతం నిధులే కేటాయించారని అన్నారు. 2.91 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం విద్యారంగానికి రూ.21,292 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఈ నిధులతో విద్యారంగ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీనత చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్, అజయ్, శివ, వేణు, గీతిక, వరూదిని పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని 12 మేకలు మృతి



*దమ్మపేట,ఏజెన్సీ,జూలై,26,ప్రభాతవార్త ;*

మండల పరిధిలోని మందలపల్లి జాతీయ రహదారి పై చంద్రా నర్సరీ సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటనలో 12 మేకలు మృతి చెందాయి.బాధిత రైతు మీగడ వెంకటేశ్వరావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 6 గం ; సమయంలో ఇంటి వద్ద పాక నుండి వేరె పాకలోకి మేకలను తోలుతున్న సందర్భంలో అశ్వారావుపేట రోడ్డులో చంద్రా నర్సరీ సమీపంలో రోడ్డు దాటుతున్న మేకలను అశ్వారావుపేట నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం మేకలను ఢీ కొట్టి సత్తుపల్లి వైపు వెళ్ళి పోయిందని,ఈ సంఘటనలో 12 మేకలు మృతి చెందాయని విటి విలువ సుమారు 1 లక్ష 20 ని తెలిపారు.తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశానని బాధిత రైతు మీగడ వెంకటేశ్వర్లు తెలిపారు.

## నగరంలో విద్యుత్‌కు అంతరాయం

*కార్పొరేషన్,జూలై 26,ప్రభాతవార్త:*

నగరంలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 11గంటల వరకు దంసాలపురం సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ ఉన్నందున విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ టౌన్ 4 ఎండి అబ్దుల్ ఖదీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో భాగంగా కరెంటులేని ఏరియా సంబానినగర్, శ్రీరాంనగర్ రోడ్ నెంబర్ 1 నుంచి 14, దంసాలపురం ఓల్డ్ కాలనీ, న్యూ కాలనీ సీతారాంపురం, కొత్తూరు, ఎస్బిఐటి రోడ్డు ఏరియా, హార్వెస్ట్ స్కూల్ ఏరియా, అబ్దుల్ కలాం నగర్, శ్రీకృష్ణనగర్, మాణిక్య నగర్, రామచంద్రయ్య నగర్, ముస్తఫానగర్ సెంటర్, బోనకల్ క్రాస్ రోడ్డు, పెట్రోల్‌బంక్, చెరువు బజార్, పార్శిబంధం, పాకబండ బజార్, ఏకలవ్యనగర్, అల్లిపురం రోడ్డు, బృందావనం కాలనీ, లోటస్ హిల్స్, శ్రీరామ్‌హిల్స్ ఏరియాలో కరెంట్‌కు అంతరాయం ఉంటుందని వారు తెలిపారు. కావున నగర ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## గాంధి, అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు విరాళాల సేకరణ



*కల్లూరు, జులై 26, ప్రభాతవార్త*

జాతి పిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు ఆర్యవైశ్య సంఘం వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో దాతల ద్వారా కలెక్ట్ చేసిన లక్షా ఇరవై వేల రూపాయలను శుక్రవారం సాయంత్రం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త బీరవల్లి శ్రీనివాసరావు, పసుమర్తి చందర్‌రావు, చారుగుండ్ల అచ్యుతరావు, ఇమ్మడి పెద్ద వీరభద్రరావు, అనుమోలు శ్రీనివాసరావు, చలువాది నగేష్, వెంకటేశ్వరరావు, దారా రామారావు తదితరులు పాల్గొన్నారు.




# తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం

**-రైతులు ప్రకృతి వ్యవసాయంతో లబ్ధిపొందాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయంతో వరి పంటలే కాకుండా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందడానికి ఆయిల్‌ఫామ్, వేరుశనగ పంటలు, ఉద్యానవనం సంబంధించిన పంటలు పండించి జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని ఎన్.లక్ష్మీపురం గ్రామంలో గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయం పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించేందుకు భూసారం కూడా శక్తిని కోల్పోదని అన్నారు. అనంతరం గోశాలను పరిశీలించి పల్లె ప్రాంతాలలో ఎక్కువ శాతం గోవులను పెంచుతారని, గోవుల వలన పేడ, జీవామృతం, ఘనామృతం తయారు చేసుకుని పంటలకు ఎరువుగా ఉపయోగించుకోవచ్చునని,



ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు గడుస్తున్నా గిరిజన రైతు ఎర్రం సత్తిబాబును ఆయన అభినందించారు. అనంతరం రైతులకు సంబంధించిన చేపల చెరువును పరివీలించి ప్రమాదకరమైన వ్యర్థాలను వేసి చేపల పెంపకం చేయకూడదని, ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని చేపలకు వేసి చేపల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం గిరిజన రైతుల పంట పొలాలకు నీరు సరఫరా చేయడానికి త్రిఫేజ్ కరెంటు సౌకర్యం పరిశీలించగా, ఐటిడిఏ ద్వారా గిరిజన రైతులను గుర్తించి త్రిఫేజ్ సౌకర్యం కల్పించడం వలన మా పంట పొలాలకు సులభంగా నీటి సరఫరా వేసి పంటలు పండించుకుంటున్నామని, పంట పొలాలకు నీటి సమస్య లేదని గిరిజన రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. గోదావరి వరదల వలన సింగారం బ్రిడ్జి కూలిపోవడం వలన ఎన్.లక్ష్మీపురం గ్రామానికి వెళ్ళడానికి గిరిజనులకు రహదారి సౌకర్యం లేదని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, బ్రిడ్జినిర్మాణం వలన ఉపాధ్యాయులకు కానీ, గిరిజన రైతులకు కానీ, పాఠశాలలకు వెళ్ళే విద్యార్థిని, విద్యార్థులకు, ఆసుపత్రులకు వెళ్లడానికి మంచి సౌకర్యంగా ఉంటుందని గిరిజనులు పీవో దృష్టికి తీసుకు రాగా త్వరలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు. అనంతరం జీపీఎస్ పాఠశాలను సందర్శించి పిల్లల యొక్క నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గిరిజనులు పంట పొలాలలో వేసే వరి నాట్ల పనితీరును, జీవామృతి, తయారుచేసే ఫారంను పరిశీలించారు. అగ్రికల్చర్ ఏడి భాస్కర్, ఉద్యానవన అధికారి, ఏటిడివో అశోక్, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరగాలి

**-టీటీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మకు టీపీటీఎఫ్ వినతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో ఏ ఒక్క ఉపాధ్యాయుని కూడా అన్యాయం జరగకుండా పారదర్శకంగా జరగాలని జిల్లా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పీ.మణెమ్మను కార్యాలయంలో తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ.రాజు, రాష్ట్ర కౌన్సిలర్ బీ.ప్రసాదరావులు మాట్లాడుతూ .. సీనియార్టీ లిస్టులో డేట్ ఆఫ్ బర్త్ ప్రకారం లిస్ట్ తయారు చేయడం వలన లోపాలు తలెత్తుతాయని, స్టేషన్ సీనియార్టీ, సర్వీస్ పాయింట్స్ కలిసి ఒకే డీఎస్సీ, ఒకే అపాయింట్‌మెంట్ కలియున్న టీచర్లకు డీఎస్సీ మెరిట్ ప్రకారం సీనియార్టీ లిస్ట్ చేశారు. అదేవిదంగా తదితర కోరికలను ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. మణెమ్మ సానుకూలంగా స్పంచిదారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ.రామచంద్, దుమ్ముగూడెం మండల జనరల్ సెక్రటరి బీ.రవి, ఉపాధ్యాయులు జీ.రవి, విజయ, శ్రీవాణి, దేవేందర్, లలిత, శివ, కృష్ణ, శ్రీను, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీయం నిరసన

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల సీపీయం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా సారపాక సెంటర్‌లో నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ కోటీశ్వరులకు, శతకోటీశ్వరులకు తప్ప సామాన్య ప్రజలకు కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు 8 మంది ఉండి కేంద్రం నుంచి ఇద్దరు మంత్రులుగా ఉండి కూడా తెలంగాణకు ఎటువంటి బడ్జెట్ లేకుండా చేసిన చరిత్ర బీజేపీ కేంద్ర మంత్రులకే దక్కుతుందని అన్నారు. ఎటువంటి బడ్జెట్‌లో నిరుద్యోగులకు లేకుండా చేసిన చరిత్ర బీజేపీకు దక్కిందని, రైతాంగానికి మద్దతు ధర లేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్ కేవలం బీహార్, గుజరాత్, ఆంధ్ర రాష్ట్రాలకు తప్ప దేశ ప్రయోజనానికి ఉపయోగపడేది కాదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్కే అభిదా, భయ్యా రాము, కనకం వెంకటేశ్వర్లు, పి.చంద్రావు, కమటం మరియమ్మ, బత్తుల ఏడుకొండలు, ఎంకమ్మ, నాగమణి, పద్మ, రజిత, మంజుల, రామ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు మొక్కులు సమర్పించుకున్న జనసేన నేతలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రా చలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అమలాపురంకు చెందిన జై ఆంధ్ర ఉద్యమనేత, రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్, కాపురత్న అవార్డు గ్రహీత దివంగత నల్ల సూర్యచంద్రరావు తనయుడు, జనసేన నేత నల్లా అజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ చట్టసభల్లో అడుగుపెట్టాలని రాములవారిని మొక్కుకోవడం జరిగిందని, కావున శుక్రవారం స్వామి వారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. అదేవిధంగా దేవస్థాన సమీపంలోని శ్రీకల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమంను దర్శించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పవన్‌కళ్యాణ్ ప్రజలకు మెరుగైన పాలన అందించాలని, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ముడుపులు కట్టారు. ఆయన వెంట ఆంధ్ర జనసేన నేతలు జంగా వెంకట్, రాగిరెడ్డి వాసు, పోలనాటి సురేష్, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, పాత మార్కెట్ వర్తక సంఘం సభ్యుడు కలిగినిడి వినోద్, మణి, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధికి నిదర్శనం

**-బర్ల నాగమణి**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధికి నిదర్శనమని పినపాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి ప్రశంసించారు. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆమె మాట్లాడుతూ .. అన్ని వర్గాలకు సముచిత న్యాయంకల్పించే విధంగా ప్రజా ఆమోదంగా బడ్జెట్ ఉందని కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో బంగారు తెలంగాణ సంక్షేమ పథకాలు లక్ష్యంగా ఆరు గ్యారెంటీల అమలుతో ప్రజాపాలనకు అనుకూలంగా ఉందని ఆమె అన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ఉజ్వల భవిష్యత్తు ఈ బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ రంగానికి విద్యారంగానికి వైద్య రంగానికి, విద్యుత్, పరిశ్రమల రంగాలకు, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేయడం హర్షణీయమని ఆమె అన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆశ్ర మ పాఠశాలలోఉన్న విద్యా ర్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి విద్యార్థినిలకు తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో కే.రేగుబల్లి 1, గిరిజన బాలికల వసతి గృహంలో శుక్రవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో ఉన్న విద్యార్థినిలకు వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని, ఆహారం తీసుకునే ముందు చేతులను పరిశుభ్రంగా కడగాలని, ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ దోమలు వ్యాప్తి చెందకుండా, నీటి నిల్వ లేకుండా చూడాలని, దోమ తెరలను వినియోగించుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే ఆశాకార్యకర్తను గాని, ఏఎన్ఎంను గాని సమీప పీహెచ్‌సీలో గాని సంప్రదించాలని వైద్యుడు పుల్లారెడ్డి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం.ధనసిరి నాగమణి, హెల్త్‌అసిస్టెంట్‌లు గంగాధర్, ధర్మయ్య, పలువురు ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం

**చర్ల, ప్రభాతవార్త :** చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోఉన్న కుదునూరు గ్రామంలో డా.దివ్యనయన ఆధ్వర్యంలో వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. 4 జ్వర బాధితులకు రక్త పరీక్ష చేసి, మలేరియా నిర్ధారణ చేసి చికిత్స చేశారు. 40 మందికి సాధారణ వ్యాదులకు మందులు ఇచ్చారు. అందరూ నీటి నిల్వలు లేకుండా చూడాలని, యాంటీ లార్వాలు, తెమీఫోస్ ద్రావణం చల్లాలని, గ్రామపంచాయతీ సెక్రటరి సహకారంతో పారిశుధ్య పనులు, పెద్దనీటి నిల్వలలో ఆయిల్‌బాల్స్ వేయాలని ఆదేశించారు. దోమలు కుట్టకుండా గ్రామంలో సాయంత్రం సమయంలో ఫాంగింగ్ చేయాలని కోరారు. అందరూ తప్పనిసరిగా దోమతెరలు కట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో సత్యనారాయణ, హెచ్ఈవో బాబురావు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పార్వతి, హెల్త్ అసిస్టెంట్ వేణు, సమ్మక్క, శ్రీలక్ష్మీ, గ్రామపంచాయతీ సెక్రటరి దివ్య, ఆశా కార్యకర్తలు నాగమణి, గంగమ్మ, కాంతమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

### గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు

# ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త: జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీస్ శాఖతో పాటు జిల్లా ప్రజలు కూడా సమాచారం అందిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. జిల్లాలో ఎవరైనా నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు కానీ, విక్రయిస్తున్నట్లు కానీ, సేవిస్తున్నట్లు కానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, నిషేదిత గంజాయిని జిల్లాఓల సమూలంగా



నిర్మూలించేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అలవాటుగా యువకులు గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఆ ప్రదేశాల్లో నిషేదిత గంజాయిని సేవిస్తూ ఎవరైనా కనపడితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గంజాయి రవాణా విక్రయం వినియోగాలకు సంబంధించి సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. 87126852133, 8712682135 నంబర్లకు వివరాలు అందించాలని కోరారు.

# నాస్‌లో జిల్లా సత్తా చాటాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారీ**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: ఈ ఏడాది నవంబర్‌లో జరగబోయే జాతీయ సాధన సర్వేలో జిల్లా విద్యార్థులు సత్తా చాటాలని, అందుక అనుగుణంగా ఉపాధ్యాయులు బోధనా అభ్యాసన ప్రణాళికలను రచించుకొని వాటిని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలని డీఈవో వెంకటేశ్వరచారీ అన్నారు. జాతీయ సాధన సర్వేకు సంసిద్ధతలో భాగంగా జిల్లాలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన తెలుగు, ఆంగ్లం, గణితం రీసోర్స పర్సన్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలో 2021లో నిర్వహించిన జాతీయ సాధన సర్వేలో మన జిల్లా రాష్ట్రంలో 25వ స్థానంలో నిలిచిందని, ఈ ఏడాది జరగబోయే సర్వేలో మన జిల్లాను మొదటి పది స్థానాల్లో నిలపటానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయు




లు పిల్లల సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా అభ్యాసన ప్రక్రియలను రూపొందించుకొని వాటిని పాఠశాలల్లో అమలు చేయాలన్నారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఆర్పీలు ఈమెల్యా, రవిప్రతాప్, మీరా హుస్సేన్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

**- ఇంటింటికీ ఆరు మొక్కలు పంపిణీ త్వరగా పూర్తి చేయాలి- జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన**

చుంచుపల్లి, జూలై 26 - ప్రభాతవార్త: ప్రతీ ఒక్కరూ విదిగా మొక్కలు నాటాలని తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉంటారని, ఇంటింటికీ ఆరు మొక్కల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని డీఆర్‌వీఓ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన కోరారు. మండలంలోని త్రీ ఇంక్లైన్ నర్సరీని సందర్శించి ఖాళీగా ఉన్న బ్యాగుల్లో మునగ విత్తనాలు వేసి మొక్కలు పెంచాలని అన్నారు. పంచాయతీలలో ఖాళీ జాగాల్లో విరివిగా మునగ చింత చెట్టు పెంచాలని కోరారు. అనంతరం పెనగడప నర్సరీని సందర్శించి పక్కనే ఉన్న ఐదెకరాల్లో జామియల్ మొక్కలు వేయడాన్ని పరిశీలించి మొక్కలు నాటారు. తర్వాత అంబేద్కర్‌నగర్ పంచాయతీలో పర్యటించి బండు వర్కులు పరిశీలించారు. ఉతానసహవంతులైన రైతులు



మునగ మొక్కలు నాటి విరివిగా మునగ చెట్లు వేస్తే భవిష్యత్తులో మంచి లాభసాటిగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా వారు ఈ మండలంలో ఉత్సాహవంతులైన రైతులు ఉంటే వారు డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు అరెకరానికి 900 నాటితే వారికి మూడు లక్షల ప్రోత్సాహం ఉంటుందని, రెండు సంవత్సరాలు మెయింటినెన్స్ కింద మొక్కక రెండు రూపాయల 50 పైసలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.



తేనెటీగల పెంపకం పుట్టగొడుగుల పెంపకంపై రైతులు ముందుకు వస్తే వారికి రుణాలు ఇప్పిస్తామని తెలిపారు. వీరి వెంట ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీడీవీ అశోక్‌కుమార్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఏపీవో ఈజీఎస్ రఘుపతి, ఈసీ నాగరాజు, టీఏలు యశ్వంత్, అనీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# అమ్మవారి దయ అందరిపై ఉండాలి



**- మహాంకాళి అమ్మవారికి బోనాలు**

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త: జిల్లా ప్రజలపై అమ్మవారి దయ ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అమ్మవారిని వేడుకున్నారు. స్థానిక బూడిదగడ్డలోని శ్రీశ్రీశ్రీ మహాంకాళి అమ్మవారి దేవాలయంలో ప్రారంభమైన ఆషాడమా బోనాల జాతర సందర్భంగా అమ్మవారి రతోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని అమ్మవారి రథాన్ని లాగారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ



వాటిని కొనసాగించాల్సిన అవసరత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మద్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేషాలు వీడనాడి ప్రతీ ఒక్కరూ భక్తి మార్గంలో నడిస్తే సమాజం ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతీ ఒక్కరూ సంతోషంగా చేసుకునే పండుగను కలిసికట్టుగా చేసుకోవాలని కోరారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పంట రుణమాఫి వర్తించిన రైతు కుటుంబాలను కలిసిన జిల్లా వ్యవసాయ అధికారి





కొత్తగూడెం, జూలై 26 - ప్రభాతవార్త: జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు శుక్రవారం జిల్లాలోని సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలో పర్యటించారు. ఇటీవల పంట రుణమాఫీ వర్తించిన రైతు కుటుంబాలను కలిసి వారితో మాట్లాడారు. గ్రామానికి చెందిన మాలోత్ మంగ్యా, మాలోత్ లక్ష్మి, బానోత్ కేశీ, బానోత్ భిక్కు, బానోత్ పద్మలను కలిసి విచారించి ముఖాముఖిగా రుణమాఫి వర్తించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా త్వరితగతిన రెన్యువల్ చేయించుకొని మళ్లీ తిరిగి రుణం పొందాలని, ఆ రుణాన్ని తమ వ్యవసాయ అవసరాలకు వినియోగించాలని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులకు కానీ, నేరుతా తమను కాని ఫోన్ ద్వారా సంప్రదించాలని అన్నారు. ఆయన వెంట ఏవో టెక్నికక్ సాయినారాయణ, మండల వ్యవసాయ అధికారి నర్మద, ఏఈవో ప్రనూష పాల్గొన్నారు.

## రేపు జెడ్పీ చివరి సర్వసభ్య సమావేశం

కొత్తగూడెం టౌన్, జూలై 26 - ప్రభాతవార్త: జిల్లా పరిషత్ సర్వసభ్య చివరి సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ సీఈవో తెలిపారు. జిల్లా పాలక మండలి సభ్యులుగా పదవీ కాలం పూర్తి చేసుకున్న గౌరవ చైర్మన్, గౌరవ జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మాన మహోత్సవం కొత్తగూడెం క్లబ్‌లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని అన్నారు. జెడ్పీటీసీలు, కో ఆప్షన్ మెంబర్లు, ఎంపీపీలు, శాశ్వత ఆహ్వానితులు హాజరుకావాలని కోరారు.

## వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి

**- జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్**



జూలూరుపాడు, జూలై 26 - ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫన పోలీస్ రాణా ప్రతాప్ తన సిబ్బందితో కలిసి జూలూరుపాడు మండల కేంద్రంలో వాహన తనిఖీలు, స్పెసల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనానికి సంబంధించిన పత్రాలు అనగా ఆర్‌సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సు, పొల్యూషన్స్, నంబర్ ప్లేట్స్ లేని సుమారు 30 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. తదుపరి వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉన్నవారు తమ డాక్యుమెంట్లు చూపించి వెహికల్స్ తీసుకెళ్లారు. సరైన వాహన ధృవీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. తరచూ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు.

# జామే మసీద్ అధ్యక్షులుగా ఫయాజ్ ఉల్ హాసన్, కార్యదర్శిగా ఇబ్రహీం ఖురేషి



పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని అబ్దుల్ కలాం టవర్ సెంటర్‌లో ఉన్న జామే మసీద్‌లో శుక్రవారం నిర్వహించిన జామే మసీద్ నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్ష పదవికి పోటీ చేసిన ఎండీ ఫయాజ్ ఉల్ హాసన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శి పదవికి మోజువాణి పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల్లో ఎండీ ఇబ్రహీం ఖురేషి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గతంలో ఉన్న పాత కమిటీని సుమారు రెండు నెలల క్రితం రద్దు చేసి ఖాజా అహ్మద్ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీని నియమించారు. ఈ నెల 12న జామే మసీద్ పరిధిలో ఉన్న రెండు మసీదులతో పాటు జామే మసీద్‌లో జూలై 26న ఎన్నికలు నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్ ప్రకటించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ధరఖాస్తులను ఈనెల 25వ తేదీ సాయంత్రం వరకు మసీద్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. అయితే అధ్యక్ష పదవికి కేవలం ఒక ధరఖాస్తు మాత్రమే రావడంతో అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న ఎండీ ఫయాజ్ ఉల్ హస్సేన్ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు స్టీరింగ్ కమిటీ ప్రకటించింది. ఇదిలా ఉండగా కార్యదర్శి పదవికి మొత్తం ముగ్గురు నామినేషన్ వేశారు. వీరిలో ఇబ్రహీం ఖురేషి, మాజీద్ ఖురేషి, గౌస్ పాషాలు ఉన్నారు. శుక్రవారం నమాజ్ అనంతరం జరిగిన కార్యదర్శి పోటీలో మోజువాణి పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల్లో ఇబ్రహీం ఖురేషి కంటే మాజీద్ ఖురేషి, గౌస్ పాషాలకు తక్కువ మెజార్టీ రావడంతో స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఖాజా అహ్మద్, ఇబ్రహీం ఖురేషిని కార్యదర్శిగా ప్రకటించారు. ఒక సందర్భంలో కార్యదర్శి ఎన్నిక ఉద్రిక్త వాతావరణం మధ్య కొనసాగింది. ఒక దశలో తోపుసలాట కూడా జరిగింది. అయితే ముస్లీం పెద్దలు జోక్యం చేసుకొని కార్యదర్శి ఎన్నిక సజావుగా అయ్యేటట్లు చూడటంతో వివాదం సద్దు మణిగింది. జామే మసీద్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన ఫయాజ్ ఉల్ హాసన్, ఇబ్రహీం ఖురేషీలను పలువురు ముస్లీం పెద్దలు అభినందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ ఫయాజ్ ఉల్ హుస్సేన్, ఎండీ ఇబ్రహీం ఖురేషీలు మాట్లాడుతూ... ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన స్టీరింగ్ కమిటీకి, ఎన్నికల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో తాము చేపట్టబోయే పనులకు కూడా ఇదే రకమైన సహకారం అందించాలన్నారు. పలువురు సన్మానించారు.

# స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి

**- పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



పాల్వంచ రూరల్, ప్రభాతవార్త:

ఏదో ఒక సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ముందుగా టీఎస్ఎస్పీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100కు ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్సై శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం



పాల్వంచ రూరల్, జూలై 26 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథ పురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లిఅమ్మవారికి శుక్రవారంఅర్చకులు పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు మేళతాళాలతో అమ్మవారి జన్మస్థలం వద్ద పూజలు చేసిన అనంతరం మూల విరాట్‌కు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



పాల్వంచ టౌన్, జూలై 26 - ప్రభాతవార్త:

కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ కమిషనర్ బాధ్యతలు స్వీకరించి ఒక ఏడాది అయిన సందర్భంగా పాల్వంచ మున్సిపల్ కమిషనర్ అయిన అజ్మీరా స్వామిని శాలువ కప్పి సన్మానించారు. కటుకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపాలిటీ నుంచి పాల్వంచ మున్సిపాలిటీకి మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన లోగాని సత్యనారాయణకు, పాల్వంచ మున్సిపాలిటీ నుంచి ఇల్లెందు మున్సిపాలిటీకి బిల్ కలెక్టర్‌గా బదిలీ అయిన ఏలకపల్లి సారయ్య, మణుగూరు మున్సిపాలిటీ నుంచి పాల్వంచ మున్సిపాలిటీకి బిల్ ఈ కలెక్టర్‌గా వచ్చిన నిమ్మల రాములును శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, నరసింహారావు, కాకా శ్రీను, ప్రసాదరావు, కిరణ్, రామిశెట్టి జోగారావు, దాసరి రాయప్ప, యమ్మన మల్లికార్జున్‌రావు, బొందిలి రాంబాబు, అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మెండ నరసింహారావు, మేషపోగు జీవన్‌కుమార్, వెలుతురు ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## జెడ్పీ కార్యాలయంలో జీపీఎఫ్ రూమ్‌ను ప్రారంభించిన జెడ్పీ చైర్మన్



కొత్తగూడెం టౌన్, జూలై 26 - ప్రభాతవార్త:

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉద్యోగుల జీపీఎఫ్ (భవిష్య నిధి విభాగం) రూమ్‌ను జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడఈప సీఈవో, జీపీఎఫ్ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది, టేకులపల్లి, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవోలు అశోక్, రవీందర్‌లు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి

*- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అరకొర నిధులు*

పాల్వంచ, జూలై 26 - ప్రభాతవార్త:

విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యా రంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్ధమవుతుందని, ఇది ముమ్మాటికీ విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం అని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు వరక అజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పాల్వంచ చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందని తెలిసిందన్నారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుందని అన్నారు. కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్‌ను కూడా విద్యారంగాన్ని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏఉమిటని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో గుండాల సుజన్, రాజు కమల్, స్రవంతి పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల జాతర: సాబీర్



కొత్తగూడెం టౌన్, జూలై 26 - ప్రభాతవార్త:

ప్రతీ ఏటా కులమతాలకుఅతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి జరుపుకునే పండుగ బోనాల పండుగ అని, అనాదిగా ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని బూడిదగడ్డ ఏరియాలో మహాంకాళి దేవాలయంలో శుక్రవారం అమ్మవారి బోనాల జాతర సందర్భంగా దేవాలయంలో జరిగిన అమ్మవారి రథోత్సవంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాబీర్‌పాషాకు ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, బోయిన విజయ్‌కుమార్, గోనె సురేష్, పలనాటి ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ మరణం పట్ల విప్లవ ఉద్యమానికి తీరని నష్టం

పాల్వంచ టౌన్, జూలై 26 - ప్రభాతవార్త:

రాయలచంద్రశేఖర్ మరణం విప్లవ ఉద్యమానికి తీరని నష్టమని ఇఫ్టూ జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు అన్నారు. మండలంలోని పునుకుల గ్రామంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ కేంద్ర కమిటీ నాయకుడు, అమరుడు రాయల చంద్రశేఖర్ సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రశేఖర్ చిన్నతనం నుంచి విప్లవ భావాలను మదిలో నింపుకొని విద్యార్థి దశ నుంచి పోరాటాలలో చురుగ్గా పాల్గొంటూ సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ కేంద్ర కమిటీ నాయకుడిగా ఎదిగారని అన్నారు. ఆలిండియా రైతు సంఘాల కమిటీలో సభ్యుడిగా తనవంతు పాత్రను పోషించారన్నారు. ఆయన ఆశయ సాధనం కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి ఎల్లయ్య, లింగయ్య, హనుమంతు, లింగస్వామిలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ గారడీ బడ్జెట్

## -ఆరు గ్యారెంటీలు హామీలపై స్పష్టత కరువు-బిజెపి నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరి

*మధిర,జూలై26ప్రభాతవార్త*

పదేళ్ళ బిఆర్ఎస్ప్రభుత్వం ప్రజలను మోసం చేసినట్లే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్పార్టీ బడ్జెట్ ప్రవేశపెట్టి అంకెలగారడీని చూపిందని మధిర నియోజకవర్గ బిజెపి కన్వీనర్ నెల్లూరినాగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం మధిరలోని పార్టీ కార్యాలయంలో ఆయన ముఖ్యనాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను ఆసరాగా చేసుకుని పదేళ్ళు కెసిఆర్ గారడీమాటలతో,అబద్దాల హామీలతో మోసపూరిత విధానాలతో పాలన సాగించడాన్ని వ్యతిరేకించిన ప్రజలు కాంగ్రెస్పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలు, డిక్లరేషన్లను నమ్మి అధికారాన్ని



అప్పగించారన్నారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను విస్మరించిన రేవంత్ప్రభుత్వం 8నెలలుగా ఆశల ఊహల్లో ప్రజలను మభ్యపెడుతున్నదని విమర్శించారు. ఆరుగ్యారెంటీలకు హామీ ఇచ్చిన పార్టీ పిసిసి,సిఎల్పి నాయకులుగా ఉన్న రేవంత్,భట్టివిక్రమార్కలు అధికారంలోకి వచ్చిన తరువాత ఉచితబస్ప్రయాణం మినహా మిగిలిన వాటిపై సమీక్షలేదని, అవి అమలుకావడం లేదని తెలిసినా సిఎం,డిప్యూటీసిఎంల నుండి స్పందనలేదని అన్నారు. రుణమాఫీపై స్పష్టత లేదని, డిఫాల్టర్లుగా బ్యాంకర్లు పేర్కొన్న రైతులఖాతాలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. అలాగే రైతుభరోసా, ధాన్యానికి రూ.500బోనస్ వంటి అంశాలు బడ్జెట్లో ప్రస్తావించలేదన్నారు. నిరుద్యోగులకుబడ్జెట్లో ఇచ్చిన కేటాయింపులు గత ప్రభుత్వ గారడీలాగే ఉన్నాయని విమర్శించారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి చిలువేరుసాంబశివరావు,జిల్లానాయకుడు రామిశెట్టినాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షుడు పాపట్లరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలకు సంతృప్తి

*చింతకాని, జూలై 26, ప్రభాతవార్త :*

తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తినిచ్చిందని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు శుక్రవారం పేర్కొన్నారు. స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అంబటి కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలను సంతృప్తి పరిచే విధంగా ఉంన్నారు. ముఖ్యంగా రైతులకు, ఉద్యాన శాఖలకు గ్రామీణ ప్రాంతాల అభివృద్దికి బీసీ, ఎస్టీ, ఎస్సీలకు విద్యా, వైద్యంలకు కూడా



నిధులు కేటాయింపు చేయటం జరిగిందన్నారు. "రైతే రాజు" "పల్లేసమీపుల అభివృదిదన చెందితేనే దేశం అభివృదిదన చెందినట్లు" అనే నానుడి ని నిజం చేస్తూ ఈ బడ్జెట్లో విధులను కేటాయించారన్నారు. వందల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ రైతులకు హామీ ఇచ్చిన విధంగా అన్ని వర్గాలను సంతృప్తి పరిచే విధంగా రాష్ట్ర బడ్జెట్ను తీర్చిదిద్దిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మన మధిర ముద్దు బిడ్డ ఆర్దిక, విద్యుత్ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బదెల నాగార్జున, మండల కాంగ్రెస్ నాయకులు కంచం కోటేశ్వరరావు, షేక్ మజీద్, ఇటికరాల లెనిన్, ఆత్మకూరి రవికుమార్, ఎస్కె కాశిమ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## మధిర తహశీల్దార్గా రాంబాబు

*మధిర,జూలై26ప్రభాతవార్త*



మధిర తహశీల్దార్గా కొణిజర్లలో విధులు నిర్వహిస్తున్న రాళ్ళబండిరాంబాబును నియమిస్తూ జిల్లాకలెక్టర్ ముజమ్మిల్ఖాన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసారు. మధిర తహశీల్దార్గా ప్రస్తుతం కొనసాగుతున్న వెంకటేశ్వర్లును జిల్లా కలెక్టరేట్కు బదిలీచేసారు.

## నేడు విద్యుత్సరఫరాలో అంతరాయం

*మధిర,జూలై26ప్రభాతవార్త*

మధిర పట్టణంలోని శివాలయం,జిలుగుమాడు సబ్స్టేషన్ల లో మరమ్మత్తులు నిర్వహించనున్న నేపధ్యంలో శనివారం మధిర పట్టణంతో పాటు అల్లీనగరం,ఇల్లూరు,రాయపట్నం,మాటూరుపేట,కృష్ణాపురం ఫీడర్ల పరిధిలో ఉ.9గం.లనుండి మధ్యాహ్నం 12గం.లవరకు విద్యుత్సరఫరా నిలిపివేయనున్నట్లు టౌన్ ఎఇ అనిల్కుమార్ తెలిపారు.

## బిల్డింగ్ వర్కర్స్ అడ్డాల వద్ద షెడ్లు, వాష్రూమ్లు ఏర్పాటు చేయాలి

*కొత్తగూడెం టౌన్, జూలై 26 - ప్రభాతవార్త:*

బిల్డింగ్ వర్కర్స్ అడ్డాల వద్ద షెడ్లు, వాష్ రూమ్లు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ నేతలుశుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్లు పాల్గొని మాట్లాడుతూ... భవన నిర్మాణం కార్మికుల కష్టం లేనిదే అభివృద్ధి పనులు జరగవని, ప్రతీ అభివృద్ధి పనులలో నూతన భవన నిర్మాణంలో అష్టకష్టాలు పడి జీవిస్తున్న సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నారన్నారు. మరణించిన కార్మికులకు రావాల్సిన క్లయిమ్స్ పెండింగ్లో ఉందని వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోగుల కోటేశ్వరరావు, నరేంద్రరెడ్డి, రాజేష్, కృష్ణ, శ్రీనివాస్, వినోద్, గోవిందు, కుందా రావు, చంద్ర మొవలి, రాజు, బిక్షపతిలు పాల్గొన్నారు.

## గిరిజనులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

*కొత్తగూడెం టౌన్, జూలై 26 - ప్రభాతవార్త:*



భారతీయ జనతాపార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్లో గిరిజనమోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ర్రపభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల వేదికగా ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించారని, గిరిజన బందు కింద రూ.12 లక్షల ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుండా గిరిజనులను ఘోరంగా మోసం చేశారన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. పదో తరగతి పాస్ అయిన వారికి రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయిన వారికి రూ.15 వేలు, డిగ్రీ పాసైన వారికి రూ.25 వేలు, పీజీ పాస్ అయిన వారికి లక్ష రూపాయల అందజేస్తామని చెప్పిన హామీ ఊసే లేదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామసాయి కిరణ్, బట్టు శివ, మాలోత్ ప్రశాంత్ నాయక్లు పాల్గొన్నారు.

## ఏపీపీగా బాధ్యతలు చేపట్టిన అనీల్కుమార్

*కొత్తగూడెం లీగల్, జూలై 26 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కోర్టుల భవన సముదాయంలోని జిల్లా ప్రిన్సిపల్ జుడీషియల్ ఫస్ట్క్లాస్ మెజిస్ట్రేట్లో అసిస్టెంట్ పబ్లికన ప్రాసిక్యూటర్గా నర్సింగు అనీల్కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మండలంలోని లిఫ్ట్కు పెద్దపీట



*ఎర్రుపాలెం, జూలై 26, ప్రభాతవార్త :*

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 3వ జోన్లో ఎర్రుపాలెం మండలం పూర్తిగా మధిర మండలంలో కొననఇన గ్రామాలు ఉన్నాయి. సాగర్ టెయిల్ ఎండ్ కావడంతో వానాకాలం సీజన్లోను సాగునీరు అందడం లేదు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేసి ఆయకట్టును రెండో జోన్లోకి తీసుకువచ్చేలా ప్రతిపాధన సిద్దం చేశారు. ఈ మేరకు డ్యామ్ కాల్వల నిర్మాణానికి బడ్జెట్లో రూ. 500కోట్లును అంచనా వ్యయంగా పొందుపరిచారు. ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేకం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ, రైతులు తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీలు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహిలా కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇన్చార్జీలు తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్వరాల బారిన ఆళ్లపాడు

*బోనకల్, జులై 26, ప్రభాతవార్త*



మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ప్రజలు జ్వరాల బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. రెండు నెలల క్రితం నుంచి మొదలైన జ్వరాలు ప్రతి ఇంటిలోని వారిని వదలడం లేదు. గ్రామంలో మురికి కాల్వలు శుభ్రంగా లేకపోవడం, దోమలు విజృంభించడంతో అనేక మంది జ్వరాల బారిన పడుతున్నారు. వారం రోజుల వరకు కూడా జ్వరం తగ్గకపోవడంతో బోనకల్, ఖమ్మం, మధిర ఆస్పత్రుల్లో చికిత్స కోసం చేరుతున్నారు. మూడు రోజులుగా మాజీ ఎంపిటిసి మంద రాజ్యం మనవడు జ్వరంతో బాధపడుతుండగా బోనకల్లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్చారు. అదేవిధంగా మల్లాది వెంకటేశ్వర్లు భార్య మూడు రోజులుగా జ్వరంతో ఇబ్బంది పడుతుండడంతో ఖమ్మం ఆస్పత్రికి వెళ్లారు.

## సిపిఐ నాయకులు ముత్యంకు ఘన నివాళి

*బోనకల్, జులై 26, ప్రభాతవార్త*

మండలంలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు బుంగ ముత్యం (85) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్తో కలిసి సందర్శించారు. పార్టీ పతాకాన్ని భౌతికకాయంపై కప్పి పూలమాల వేసి నివాళ్లర్పించారు. నివాళ్లర్పించిన వారిలో తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు, పారా సుబ్బయ్య, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివా సరావు,మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, టిఆర్ఎస్ నాయకులు వేమూరి ప్రసాద్, పారా ప్రసాద్, యంగల కనకయ్య, కాంగ్రెస్ నాయకులు పారా కోటేశ్వరరావు, బుంగ రాములు, టిడిపి నాయకులు మరీదు బరకయ్య, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, శాఖ కార్యదర్శి బెజవాడ నరేష్, బుంగ నరసింహా, బుంగ బూసి, గుంపుల జయరాజు ఉన్నారు.

# గోపాలమిత్ర గోస పట్టించుకోరా ..!

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
గోపాలమిత్రుల గోస పట్టించుకోరా అంటూ గోపాలమిత్ర, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా ప్రతినిధి గోవిందరెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత 24 సంవత్సరాలుగా టీఎల్‌డీఏ సంస్థలో గోపాల మిత్రులుగా మూగ జీవాలకు వైద్యం నిమిత్తం పనిచేస్తున్నామని, నేటికి ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఇప్పుడు కొట్లాడిన తెలంగాణ వచ్చిన తరువాత కూడా మాకు జీతాలు పెరగలేదని తెలుపుతున్నారని, పశువులకు, నాటు జాతి పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు రకమైన పశుసంపదను పెంచడం, మారుమూల పల్లె గ్రామాల్లో గుడిలో కూడా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందడం కొరకు పశువులు ఉన్నరైతుల దగ్గర, గోశాల దగ్గర సైతం నిత్యం పశువులకు సంబంధించిన సమస్యలు, జబ్బుల మీద మా వంతుగా సేవలు చేయడానికి శ్రమిస్తున్నామని అన్నారు. మా శ్రమను గుర్తించిన వారే లేరని వాపోయారు. ప్రథమ చికిత్స, గాలికుంట వ్యాక్సిన్లు రైతులకు అవగాహన కోసం పశుసంవర్ధక శాఖతో క్యాంపులు నిర్వహించడం అందులో భాగస్వామి అవ్వడం, నిత్య వైద్యులు చూస్తూనే ఉన్నారు, మా శ్రమని కూడా జిల్లా అధికారులు సైతం క్యాంపుల్లో గుర్తిస్తున్నారని, అయినా మాకు వచ్చే జీతభత్యాలు సక్రమంగా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలలు గడుస్తున్నాయి .. మాకు జీతాలు రాకపోయినా మూగజీవాల మీద ప్రేమతో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో మా వంతు కృషిగా ప్రతి కార్యక్రమం పశువులకు వ్యాధి నిరోధక టీకాలు దూడలకు, గొర్రెలకు, మేకలకు నటల మందులు తాగించడం, వ్యాధి వర్షాకాల టీకాలు, దూడలకు, గొర్రెలు, మేకలకు నటల మందులు తాగించడం, వ్యాధి నిరోదక టీకాలు వేసే సమయంలోను విధులు నిర్వహిస్తున్నాయని తెలియజేశారు.

అన్ని కార్యక్రమాలలో వైద్య శిభిరాల్లో మా వంతు కృషిగా నిర్వహణలో పాల్గొంటున్నామని, గత ప్రభుత్వం 2018 సంవత్సరంలో మమ్మల్ని మానవతా దృకృథంతో గుర్తించి మాకు గౌరవ వేతనం రూ.8500లు ఇవ్వడం జరిగిందని, తరువాత ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా మాకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పిస్తా అన్న ఫైల్ అటకెక్కిందని వాపోయారు. మరలా ఇప్పుడు 2022లో పీఆర్సీలో భాగంగా 33 శాతం పెంచి రూ.1150 గౌరవ వేతనం పెంచి చేతులు దులుపుకున్నారని, ఇప్పుడు ప్రస్తుత పరస్థితుల్లో పెరిగిన నిత్యావసర ధరల పరిణామాలు చూసుకుంటే మా జీవన ప్రమాణం ఆగమ్యగోచరంగాఉందని, ముందుకు పోలేక,



వెనక్కి ఈ జీతాలు సరిపోక మారుమూల గల గ్రామాలకు, పల్లెలకు తిరగడానికి మాకు టీఏడీఏలు లేకపోవడం వల్ల సొంత ఖర్చులతోనే అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణ కార్యక్రమంలో రైతుల దగ్గరికి వారి యొక్క పశువుల దగ్గర వైద్యం చేయడానికి వెళ్తూ ఈ వర్షాకాలం ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినా కనీస భీమా సౌకర్యం కూడా లేదని వాపోయారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మా గోడును ఆలకించి సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత ప్రభుత్వంలో విలీనం చేసి కనీస వేతనం రూ.25వేలు, ప్రమాద భీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని, ప్రతి నెల గౌరవ వేతనం వచ్చేలా చూడాలని విన్నవించారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో బోనాల వేడుక

**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:**
ఖమ్మం మామిళ్లగూడెం శ్రీ చైతన్య స్కూల్‌లో బోనాల వేడుక అట్టహసంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ వేషదారణలో, బోనాలు మోసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ బోనాలు పండుగ సాంప్రదాయాలకు ప్రతీక, చిన్నప్పటి నుంచే పిల్లలకు సంప్రదాయాల పట్ల మక్కువ పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రీ ప్రైమరీ ఇంచార్జి గీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఫ్రీడమ్ పార్క్‌లో కార్గిల్ విజయ్ దివాస్



**కార్పొరేషన్, జులై 26, ప్రభాతవార్త:**
నగరంలో 53వ డివిజన్‌లోని ఫ్రీడమ్‌పార్క్ నందు కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని వీరజవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకుంటూ కార్గిల్ యుద్ధ వీరుల స్మారంకోత్సవంగా ప్రతిసంవత్సరం జులై 26వ తేదిన కార్గిల్ విజయ్‌దివాస్ ఈ సంవత్సరం సిల్వర్ జూబ్లీ 25వ వార్షికోత్సవ వేడుకలను ఫ్రీడమ్ పార్క్ నందు జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎందుకంటే గత ఏడాది మనం ఇదే ఫ్రీడమ్ పార్క్ నందు అమర జవాన్ స్మారక స్తూపంమును ఏర్పాటు



చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, ఏడిఎం ఆఫీసర్, సుబేదార్ మేజర్ నవీన్ యాదవ్, భద్ర, కమాండింగ్ ఆఫీసర్ ఎన్సీసి బెటాలియన్ ఎక్స్ సర్వీస్‌మెన్, విండోస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహబూబ్ సుభాని, జనరల్ సెక్రటరీ పి.కృష్ణమూర్తి, సత్యమూర్తి అరుణ్, ఎక్స్‌సర్వీస్ మెన్ విండోస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమీషనర్

**క్రైం ఖమ్మం, జులై 26,ప్రభాతవార్త:**
ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌లోని వివిధ పోలీస్ స్టేషన్లలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ఎస్సైలుగా పదోన్నతి పొందిన సిహెచ్ లింగయ్య, ఆర్.వెంకటరమణ,డి.బాలస్వామినాథం, ఎం.రామలింగారెడ్డిలను పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అర్డర్ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి..

**కరకగూడెం,ప్రభాతవార్తః**
విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని కరకగూడెం జెడ్పీటీసీ కొమరం కాంతారావు అన్నారు.శుక్రవారం చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.పాఠశాల పరిస్థితులు.ఉపాధ్యాయుల పనితీరు బోధన అంశాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల కోసం వండిన వంటలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంగ్లీష్, హిందీ, మాథమెటిక్స్‌వంటి కఠిన సబ్జెక్టులను తేలికగా అర్థమయ్యేలా బోధిస్తే విద్యార్థులు రాణిస్తారన్నారు.ఎప్పటికప్పుడు విద్యార్థులను పరీక్షించాలని సూచించారు.ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని విద్యార్థులు శ్రద్ధగా వింటూ ప్రయోజకులు కావాలని అన్నారు.

# కస్తూరిబా బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**ఖమ్మం, జులై 26, ప్రభాతవార్త:**
జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రిన్సిపాళ్లతో, అదనపు కలెక్టర్ విద్యాలయాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు ఉండగా, ఇందులో 4775 మంది విద్యనభ్యసిస్తూ, వసతి పొందుతున్నారన్నారు. విద్యాలయాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు వుండరాదన్నారు. విద్యాలయాల లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. ప్రిన్సిపాళ్లు తమ జాబ్ కార్డ్ ప్రకారం నడుచుకోవాలని, బాలికలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు షెడ్యూల్ ప్రకారం విద్యాలయాల తనిఖీలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాదికారి సోమశేఖరశర్మ, కేజిబివి జిసిడివో భూలక్ష్మి, కెజిబివి ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞ విద్యార్ధినికి నాట్య మయూరి



**ఖమ్మం విద్యావిభాగం, జులై 26, ప్రభాతవార్త:**
హైదరాబాద్‌లో ఈనెల 24న రవీంద్రభారతిలో నృత్యమాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ వారు తెలంగాణ బోనాల సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నాట్య పోటీలలో పాల్గొని నాట్య మయూరిగా నిలిచినా సర్వజ్ఞ విద్యార్ధిని పి.యోగ్నశ్రీని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ ఆర్వి.నాగేంద్రకుమార్ అభినందించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కళాకారులతో పోటీపడిన సర్వజ్ఞ విద్యార్ధిని అత్యుత్తమ పురస్కారాన్ని కైవసం చేసుకున్నది. సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ఈరంగంలోనే కాక చెస్, టేబుల్ టెన్నిస్, చిత్రలేఖనం, ఒలింపియాడ్ పోటీలలో గొప్ప ప్రతిభను కనబరచి సర్వజ్ఞ విద్యాసంస్థ గౌరవాన్ని పెంపొందించారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో సర్వజ్ఞ విద్యార్థులు వారి ప్రతిభను కనబరచాలని, అందుకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తూ విద్యార్థుల పురోగతికి పాఠశాల యాజమాన్యం ఎప్పుడు తోడ్పడుతుందని ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ అర్వి నాగేంద్రకుమార్, నీలిమ తెలిపారు.

# అసత్య ఆరోపణలు తగవు

–బీజేపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రావు



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతోందని కొన్ని రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ.8,62,444 కోట్ల నిధులను వివిధ రంగాలకు కేటాయించిందని తెలియజేశారు. కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే నరేంద్రమోడీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో కేవలం 4 ఎంపీ స్థానాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు అవి రెట్టింపు అయ్యాయని, దీనిని బట్టి ఎవరేంటి అన్నది ప్రజలకు తెలుసునని హితవు పలికారు. పార్టీ బలోపేతాన్ని చూసి ఓర్వలేక కొందరు కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి ప్రయత్నాలు సరైనవి కాదని వ్యాఖ్యానించారు.

# లేబర్ డిపార్ట్‌మెంట్‌లో బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలి

## ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య



**కార్పొరేషన్, ప్రభాతవార్త:**
కార్మికశాఖలో భవన నిర్మాణ కార్మికుడిగా నమోదు చేసుకున్న కార్మికుడికి సంక్షేమ పథాలు దరఖాస్తులు చేసుకోవాలంటే ఆన్‌లైన్‌లో బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయడం వల్ల కార్మికుడు అనేక ఇబ్బందిలకు గురవుతున్నారని చేయాలని, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుడి యొక్క కూతురు ప్రసవించిన లేదా వివాహం జరిగిన వారి యొక్క బయోమెట్రిక్ కూడా వేయ్యాలి కనుక అవి సరిగా పడకపోవటం వలన కార్మికుడు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండాపోతుందని దీనిని తక్షణమే రద్దు చేయాలని శుక్రవారం ఖమ్మం జిల్లా కార్మికశాఖ సహాయ అధికారులు వెంగమాంబ రమేష్‌లకు డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని ప్రగతిశీల తెలంగాణభవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఇవ్వటం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో పగడ్బందీగా ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు కార్మికులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని 2019 నుండి బయోమెట్రిక్ విధానం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం వల్ల ప్రతి సంక్షేమ పథకం దరఖాస్తు చేసుకోవాలంటే కార్మికుడు, కార్మికుడు యొక్క కూతురు బయోమెట్రిక్ వేయాలనే విధానం సరైన పద్ధతిలో లేదని దీనివల్ల రోజులు తరబడి మీ సేవ కేంద్రాలకు వెళ్లి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మీ సేవ కేంద్రాల్లో బయోమెట్రిక్ విధానం చేయటం వల్ల అన్‌లైన్‌లో సాంకేతిక లోపాలు ఉండటం వల్ల దరఖాస్తులు ఆన్‌లైన్ కావడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు ఈ సందర్భంగా అధికారులకు తెలిపారు. ఈ విధానం వల్ల కార్మికుడు గంటలు తరబడి లేదా రోజుల తరబడి మీ సేవ కేంద్రాల చుట్టూ తిరగటం తప్ప ఉపయోగం లేకుండా పోతుందని తక్షణమే ఈ బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని లేదా కార్మికుడి యొక్క కూతురిని మినహాయించాలని ఈ సందర్భంగా అధికారులను డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌లు సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రాందాస్, ప్రగతిశీల తెలంగాణభవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పేరబోయిన వెంకన్న, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

# న్యూవిజన్‌లో కార్గిల్ విజయ్ దివస్

**ఖమ్మం విద్యావిభాగం, జులై 26, ప్రభాతవార్త:**
భారత వీర జవానులు పాకిస్తాన్‌తో జరిపిన కార్గిల్‌పోరులో విజయం సాధించినందుకు గుర్తుగా నిర్వహించే కార్గిల్ విజయ్‌దివస్ కార్యక్రమాన్ని నగరంలోని న్యూవిజన్ పాఠశాలలలో నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎండి.అబాద్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా వీర జవానుల స్థూపానికి పూలమాల నుంచి నివాళులర్పించారు. 73రోజులపాటు జరిగిన యుద్ధంలో 527 మంది భారత జవాన్లు దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. తెలుగువాడైన కల్నల్ ఆచార్య పద్మఫణి విరోచితంగా పోరాడి వీరమరణం పొందిన సంఘటనను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో న్యూవిజన్‌పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్, ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# నగరంలో విద్యుత్‌కు అంతరాయం

**కార్పొరేషన్, జులై 26, ప్రభాతవార్త:**
నగరంలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 11గంటల వరకు దంసాలపురం సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ ఉన్నందున విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ టౌన్ 4 ఎండి అబ్దుల్ ఖదీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో భాగంగా కరెంటులేని ఏరియా సంబానినగర్, శ్రీరాంనగర్ రోడ్ నెంబర్ 1 నుంచి 14, దంసాలపురం ఓల్డ్ కాలనీ, న్యూ కాలనీ సీతారాంపురం, కొత్తూరు, ఎస్బిఐటి రోడ్డు ఏరియా, హార్వెస్ట్ స్కూల్ ఏరియా, అబ్దుల్ కలాం నగర్, శ్రీకృష్ణనగర్, మాణిక్య నగర్, రామచంద్రయ్య నగర్, ముస్తఫానగర్ సెంటర్, బోనకల్ క్రాస్ రోడ్డు, పెట్రోల్‌బంక్, చెరువు బజార్, పార్శిబంధం, పాకబండ బజార్, ఏకలవ్యనగర్, అల్లిపురం రోడ్డు, బృందావనం కాలనీ, లోటస్ హిల్స్, శ్రీరామ్‌హిల్స్ ఏరియాలో కరెంట్‌కు అంతరాయం ఉంటుందని వారు తెలిపారు. కావున నగర ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# పలువురు వైద్యులు బదిలీలు

**ఖమ్మం, జులై 26, ప్రభాతవార్త:**
జిల్లాలో పనిచేస్తున్న పలువురు వైద్యులు బదిలీలు అయ్యారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాల మేరకు డిప్యూటీషన్‌లపై బదిలీలు జరిగాయి. వైరాలో పనిచేస్తున్న డా.ఎ.లవన్‌కుమార్, డాక్టర్ టి.సురేష్, డాక్టర్ కె.రాజ్‌కుమార్‌లు తిరుమలాయపాలెంకు బదిలీ అయ్యారు. సత్తుపల్లిలో పనిచేస్తున్న డాక్టర్ టి.సురేష్ కల్లూరుకు బదిలీ అయ్యారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ ఎం.అశోక్ నెలకొండపల్లికి బదిలీ కాగా, ఖమ్మం ప్రభుత్వఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ కె.శిరీష, నేలకొండపల్లికి బదిలీ అయ్యారు. త్వరలో మరికొందరు వైద్యులు బదిలీలు కానున్నారు.

# హాలో మాల... చలో ఢిల్లీ

## కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కార్పొరేషన్, జులై 26, ప్రభాతవార్త:**
జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఆగస్టు 7,8,9 తేదిల్లో జరగు హాలో మాల...చలో ఢిల్లీ కార్యక్రమాన్ని పార్లమెంట్ స్ట్రీట్‌లో సామాజిక చైతన్య దీక్షలు జరుగుతాయని ఖమ్మం టౌన్ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరుగు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రయ్య, ఖమ్మం టౌన్ ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ, కుమ్మరి వీరబాబు, ఫిరంగి శ్రీనివాస్, కొట్టే నరేందర్, ఫిరంగి నరసింహారావు, ఫిరంగి మంగయ్య, మహిళా నాయకురాలు కాశీమల్ల భవాని, జిల్లా యువజన నాయకులు కొప్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గిరిజనులకు అన్యాయం

## ఆగస్టు 9న ప్రపంచ గిరిజన దినోత్సవం ప్రభుత్వాలే జరపాలి

## గిరిజన పోరాటాలను బలపర్చండి

## తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం

**కార్పొరేషన్, జులై 26, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని దేశంలో రాష్ట్రంలో అత్యధికంగా వెనుకబడ్డ గిరిజనులకు విద్య, వైద్యం ఉపాధి కల్పించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వాలు కోల్పోయాయని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం విమర్శించారు. శుక్రవారం భూక్య కృష్ణ అధ్యక్షతన సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లను సవరించి గిరిజనులకు అత్యధిక నిధులు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 9 అంతర్జాతీయ గిరిజన దినోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వాలు అధికారికంగా జరపాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సంఘం నిర్వహించే గిరిజన ఉద్యమాలను ప్రజలందరూ బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 9న గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో భారీ ప్రదర్శన గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో సభ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు యువకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు భూక్య శ్రీనివాస్ నాయక్, భూక్య కృష్ణ నాయక్, మూడ్ గన్యానాయక్, బానోత్ బాలాజీ, బన్సీలాల్, తేజావత్ కృష్ణకాంత్, హరిచంద్, నాగేశ్వరరావు, నందియా, విజయ, రామారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులకు శంకుస్థాపన : నగర మేయర్



**కార్పొరేషన్, జులై 26, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నగరంలోని 21వ డివిజన్ అబ్దుల్ కలాంనగర్ నందు నగరపాలక సంస్థ సాధారణ నిధులు 10లక్షల రూపాయల వ్యయంతో సిసి డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఖమ్మంనగర మేయర్ పునుకొల్లు నీరజ శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీష, అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, డిఈ శ్రీనివాస్, ఏఈ సతీష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ పవన్, అబ్దుల్ కలాంనగర్ నివాసులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ పద్దతిలో ఖాళీ పోస్టుల భర్తీ

## 30న ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**ఖమ్మం, జులై 26, ప్రభాతవార్త:**
ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పలు పోస్టులను కాంట్రాక్ట్ బేసిస్‌లో భర్తీ చేయుటకు ఈనెల 30న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ప్రొఫెసర్లు9, అసోసియేట్ ప్రొఫెసర్లు11, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 7, మొత్తం 27 పోస్టులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఇట్టి ఖాళీలను వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్దతిన ఎంపిక చేయబడతాయని, వాక్ ఇన్ ఇంటర్వ్యూ, ఉదయం 9.00గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల ఖమ్మం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఖాళీలు, ఇతర వివరాలు కళాశాల వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జిఎంసిఖమ్మం.గౌట్ జిల్లా వెబ్‌సైట్ లేదా ఖమ్మం.తెలంగాణ.గౌట్.ఇన్ నందు పొందుపర్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా జిల్లా సెలక్షన్ కమిటీ నేతృత్వంలో ఎంపిక చేసి, నియామకపు పత్రాలను అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**కరకగూడెం, ప్రభాతవార్త:** కరకగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ రేగా కాళిక అద్యక్షతన సర్వసభ్య సమావేశంజరిగింది. ఈ సందర్భంగా అన్ని శాఖల చెందిన అధికారులు జరిగిన పనులను సభలో వినిపించారు. అని ్న శాఖలకు సంబదించి చర్చలు జరుగగా సమస్యలపై పరిష్కారం కొరకు చర్చలు సాగాయి. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయ పరుచుకుంటూ అభివృద్ధి పనులల్లో ముందుకు సాగాలని జడ్పీటీసీ కొమరం కాంతారావు.ఎంపీపీ రేగా కాళిక తెలియజేశారు. అనంతరం అధికారులు జెడ్పిటీసీ, కొమరం కాంతారావు, ఎంపీపీ, రేగా కాళిక, ఎంపీటీసీ శైలజ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగప్రసాద్, ఇంచార్జ్ ఎంపిడివో కుమార్, మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..




# సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.30లక్షల ప్రమాదబీమా

- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్
- ఏరియాలో ప్రమాదబీమా వర్తింపుపై అవగాహన



**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాలు నందు శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు ఉద్యోగులకు రూ.30లక్షల ప్రమాదబీమా వర్తింపుపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులకు, సింగరేణి కాంట్రాక్టర్లకు, సింగరేణి ప్రిన్సిపల్ ఎంప్లాయర్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. సింగరేణి కంపెనీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఈ నెల 24న చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఉచిత ప్రమాదబీమా సదుపాయం పొందడంలో ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అందిస్తున్న ప్రమాదబీమా వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సింగరేణి సీఅండ్ఎండీ ప్రత్యేక చొరవతో కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు, వారి సంక్షేమం కోసం రూ.30లక్షల ఉచిత ప్రమాదబీమా వర్తింపుకు కృషిచేయడం జరిగిందన్నారు. ప్రతి కాంట్రాక్టు ఉద్యోగి ప్రమాదబీమా సదుపాయం వర్తింపజేసుకునేందుకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో సాలరీ అకౌంట్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.శ్యాంసుందర్, డి.వెంకటేశ్వర్లు, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసాచారి, ఎస్.రమేష్, నర్సింహస్వామి, డాక్టర్ శేషగిరిరావు, బైరెడ్డి వెంకటేశ్వర్లు, అవినాష్, మదార్‌సాహెబ్, హెచ్‌డీఎఫ్‌సీ ఎస్ఎం లక్ష్మీనారాయణ, బ్రాంచి మేనేజర్ సుబ్రమణ్యం, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## కట్టువాగు, మొట్లవాగులను శుభ్రంచేయాలి

- మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కు పవర్‌స్టార్ అభిమానుల వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**



పట్టణంలోని కట్టువాగు, మొట్లవాగులను శుభ్రం చేయాలని కోరుతూ పినపాక నియోజకవర్గ పవర్‌స్టార్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు మున్సిపల్‌కమిషనర్ ఉమామహేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయని, దోమలు విపరీతంగా పెరిగి స్వైరవిహారం చేస్తున్నాయని, అనేక వార్డులలో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్‌స్టార్ అభిమానుల సంఘం సభ్యులు సురేంద్రపటేల్, బత్తుల అనిల్‌కుమార్, ప్రదీప్‌కుమార్, యుగంధర్, రామ్మోహన్‌రావు, బాలా, అమూల్ శ్రీనివాస్, బాలయ్య, నర్సింహా, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి నిధులు వెంటనే విడుదల చేయాలి

- సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**



గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిధులు విడుదల చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పినపాక ఏజెన్సీలోని అన్నిపంచాయతీలలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, కనీసం చెత్తట్రాక్టర్లకు కిస్తీలు కట్టలేని పరిస్థితి ఉందన్నారు. డీజిల్‌కు కూడా డబ్బులు లేవని, మల్టీపర్పస్ వర్కర్లకు, స్కావేంజర్లకు నెల తరబడి జీతాలు చెల్లించడం లేదన్నారు. వర్షాలు పడి డ్రైనేజీలు కంపువాసన కొడుతున్నాయని, బ్లీచింగ్‌పౌడర్ కూడా కొనలేని పరిస్థితిలో పంచాయతీలు ఉన్నాయన్నారు. ఏమాత్రం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన తెలిపారు.

## వృద్ధులకు పాలు, రొట్టెలు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**



సినీదర్శకులు, నటులు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి, ప్రజాకవి జి.జయరాజులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త, మాజీ సింగరేణి ఉద్యోగి ఎస్డీ నాసర్‌పాషా కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం అశ్వాపురం ఆరీఫాఅండ్‌రోష్నీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమీలా బేగం, హుమాయూన్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షనాజ్, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయచైతన్య సదస్సు

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**



మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారం రైతువేదికలో శుక్రవారం మణుగూరు ఫస్ట్‌క్లాస్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కోర్ట్ ఆధ్వర్యంలో రైతులకు న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ తాతారావు, ఏవో రామశివరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిర్రా రవి, న్యాయవాది సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సైట్ ఆఫీసులో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 కొత్త సైట్‌ఆఫీసు వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ వర్క్‌షాప్ కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం పీకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. మేకల ఈశ్వరరావు, షేక్ అబ్దుల్ రవూఫ్, వి.వెంకటరత్నం, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, భద్రయ్య, వీర్య, మందాడి సంజీవ్, విల్సన్‌రాజు, హేమరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సహపంక్తి భోజనాలు

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**



మణుగూరు పట్టణం లోని బాలలసదనం విద్యార్థినులకు మణుగూరు ఏరియా ఏఐటీ యూసీ నాయకులు, పీకేఓసీ-4 ఆపరేటర్ నంబూరి శ్రీనివాసరావు తన భార్య అనురాధ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సహపంక్తి భోజనాలు ఏర్పాటుచేశారు. అనంతరం వల్లభనేని ప్రసన్నకు రూ.5వేల విలువల గల నిత్యావసర సరుకులు అందజేశారు. ఎస్డీ నాసర్‌పాషా, శేఖర్‌రెడ్డి, నాగమల్లేశ్వరరావు, చెన్నకేశవులు, పుచ్చకాయల శంకర్, హరికృష్ణ, వేణుగోపాల్, విజయలక్ష్మి, దీప్తిరాణి, పద్మ, విజయలక్ష్మి, కుమారి, రమణమూర్తి, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివాసీ గిరిజన ఎమ్మెల్యేల వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సెలవుదినంగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణ ఆదివాసీ గిరిజన ఎమ్మెల్యేలు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి దనసరి సీతక్క, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల త్యాగాలను స్మరించుకోవాలి

- మణుగూరు గిరిజన డిగ్రీ(బాలుర) కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న



**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**
దేశరక్షణ కోసం సరిహద్దుల్లో కాపలాకాసే సైనికుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాల ఫలితాలను ఎల్లప్పుడూ స్మరించు కోవాలని మణుగూరు గిరిజన సంక్షేమ డిగ్రీ(బాలుర) కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజు అన్నారు. ఆమె శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్గిల్ విజయ్‌దివస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు సుఖసంతోషాలతో ఎలాంటి భయాందోళనలు లేకుండా జీవిస్తున్నారంటే దేశసరిహద్దుల్లో కాపలాకాసే సైనికుల వల్లనే అని అన్నారు. తొలుత ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి అమరవీరులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించాలి

**-విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి**
**-విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు**
**-గుండాల మండలంలోని ఆశ్రమ పాఠశాలల తనిఖీల్లో ఐటీడీఏ పీవో బి.రాహుల్**



*గుండాల, ప్రభాతవార్త:*
గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. గురువారం రాత్రి గుండాల మండలం కాచనపల్లి క్రీడాపాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన క్రీడాపాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూను ఆయన పరిశీలించారు. అంతే కాకుండా విద్యార్థులకు వివిధ క్రీడల్లో ఇస్తున్న తర్ఫీదును స్వయంగా పరిశీలించడంతో పాటు విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో పథకాలు సాధించేలా ఆటల్లో కోచ్‌లు నిరంతరం కోచింగ్ ఇవ్వాలని సూచించారు. ఆటలకు సంబందించి అవసరమైన క్రీడా సామాగ్రిని పూర్తి స్థాయిలో అందించేందుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. విద్యార్థులు తమకు నచ్చిన ఆటల్లో రాణించే విధంగా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని అనునిత్యం శ్రమించాలని కోచ్‌లు ఇచ్చే సలహాలు సూచనలను పాటిస్తూ నైపుణ్యంను పెంచుకోవాలని ఫలితంగా జాతీయ స్థాయిలో పథకాలను సాధించడం అసాధ్యమేమి కాదన్నారు. చదువులపై సైతం విద్యార్థులు శ్రద్ధ వహించే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు రాత్రిసమయంలో ముగ్గరు ఉపాధ్యాయులు సబ్జెక్టులను క్రమం తప్పకుండా చదివించాలని అన్నారు. ఉపాధ్యాయులందరూ స్థానికంగా ఉండాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలను చేయించాలని, అస్వస్తగా ఉన్న వారిని వెంటనే స్థానికంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్యపరీక్షలు చేయించాలన్నారు. ఎస్ఎంలు 24గంటలు అందుబాటులో ఉండాలని అన్నారు. రాత్రి సమయంలో విద్యార్థులెవ్వరూ బయటకు రాకుండా జాగ్రత్త వహించాలని విద్యార్థుల పట్ల అలసత్వం వహిస్తే ఉపాధ్యాయులను, హెచ్ఎంలపై శాఖాపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి గోపాలరావు, క్రీడాపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఆర్చరీ కోచ్ గొంది మారప్ప, అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు, వాలీబాల్ కోచ్ రవి తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో మొండిచేయి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*
ఎన్‌డీఏ ప్రభుత్వం విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో మొండిచేయి చూపించిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఓటాన్ బడ్జెట్‌కు ప్రస్తుత బడ్జెట్‌కు కేవలం 0.1 శాతం మాత్రమే పెరిగిందన్నారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులకు సంబందించిన ఏ ఒక్కటి పూర్తి చేయలేదని కేవలం పేపర్‌లకే పరిమితయ్యాయని ఆరోపించారు. ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం నిధులు ఇచ్చే యూజీసికి భారీగా నిధులు కోత పెట్టారని అన్నారు. దేశంలో పాఠశాల విద్య సంక్షోభంలో ఉందని అనేక నివేదికలు చెబుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం నిధులను కేటాయించకుండా ప్రభుత్వ విద్య నిర్వీర్యంకై చూస్తుందన్నారు. దేశంలో లక్షకు పైగా టీచర్‌పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మౌళిక సదుపాయాలు సరిగాలేవని, ఐనప్పటికీ బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం శోచనాయమన్నారు. నూతన విద్యావిధానంను అమలు చేయాలంటే కనీసం 6శాతం నిధులుఅవసరమని కానీ ప్రస్తుతం ప్రభుత్వం లక్షకోట్లు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. కార్పోరేట్ రంగాన్ని ప్రోత్సహించేందుకు మోదీ సర్కారు కుట్రలు చేస్తుందని ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి అవసరమైన నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సాయి, వెంకటేశ్ పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
గ్రామీణ ప్రాంతాల ప్రజలు సీజలన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిని లోహిత గ్రామస్తులకు సూచించారు. శుక్రవారం ఇల్లెందు మండలం కొమరారం పీహెచ్‌సీ పరిధిలోని కోటన్ననగర్‌లో వైద్యాధికారిని లోహిత ఆధ్వర్యలో వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్యపరీక్షలను, రక్త పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అంతే కాకుండా గ్రామంలో అపరిశుభ్రంగాఉన్న, నీటితిట్టిలలో అపరిశుభ్రంగా నిల్వఉన్న నీటిని తొలగింప చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. దోమలకు ఆవాస ప్రాంతాలైన నీటి నిల్వ ప్రదేశాలను, అపరిశుభ్ర ప్రదేశాలను, చెత్తా చెదారాన్ని ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. దోమల వ్యాప్తితోతో పాటు విషపురుగుల సంచారం పెరిగే అవకాశం ఉన్నందున గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. జ్వరం, జలుబు లక్షణాలు ఉంటే వెంటనే వైద్యశాలకు వచ్చి చికిత్స చేయించుకోవాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా పరిస్థితి విషమంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిత్యం కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఆరోగ్య సూత్రాలపై సలహాలు, సూచనలను అందించారు. చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి హెచ్.భద్రు, మలేరియా టెక్కిల్ సూపర్వైజర్ సత్యం, హెల్త్ అసిస్టెంట్ బాలాజీ, ఏఎన్ఎంలు మంజుల,సావిత్రి, జగదీశ్, శ్రీధర్, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పులిగండ్ల జన్మదినం..తలసేమియా బాధితులకు రక్తదానం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
కాంగ్రెస్ జిల్లా సినియర్ నాయకులు పులిగండ్ల మాధవరావు జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఐతా ఫంక్షన్ హాల్‌లో పులిగళ్ల మాదవరావు జన్మదినంను పురస్కరించుకుని తలసేమియా వ్యాధితో బాదపడుతున్న వారికి ఆయన అభిమానులు 100 మంద రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలను తెలియజేశారు. రక్తదాన శిభిరంను ఉద్దేశించి పులిగండ్ల మాదవరావు మాట్లాడుతూ తనపై ఉన్న అభిమానంతో యువత తలసెమీయా వ్యాధి గ్రస్తులకు రక్తాన్ని అందించాలనే సదుద్దేశ్యంతో రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరంగా ఉందన్నారు. తనపై చూపిస్తున్న అభిమానాన్ని ఎన్నటికీ మరిచిపోలేనని యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ జనగాం కోటేశ్వర్‌రావు, పులిండ్ల టీం యూత్ లీడర్ ఎస్కే.చోటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల హరికృష్ణ, పరె శ్రీనివాస్, నూకల మురళీకృష్ణ, ఎండీ.యాకూబ్, మేలక శ్యాం, పులిగండ్ల గంగాధర్, ఈసం నర్సింహారావు, ఆదూరి రవి, వడ్లకొండ శ్రీను, బాల ప్రసాద్, ములుగులూరి రమేశ్‌గౌడ్, పాలడుగు రాజశక్రర్, ఐలయ్య, నిరంజన్, రఘు, సంపీద్, సాంబమూర్తి, గురుబ్రహ్మ, నేలమర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయితీ సిబ్బందికి సన్మానం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
ఇల్లెందు మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న పంచాయితీ సిబ్బంది, కార్యదర్శులను ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. గురువారం ఇల్లెందు మండలం రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన సన్మాన, ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బాగంగా బదిలీపై వెళ్తున్న 18మందిని సన్మానించారు. అదే విధంగా ఇల్లెందు మండల పరిషత్ కార్యాలయానికి నూతనంగా బదిలీపై వచ్చిన సిబ్బందిని, కార్యదర్శుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ధన్‌సింగ్ మాట్లాడుతూ సిబ్బంది, కార్యదర్శుల సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్తున్న వారు విధులు నిర్వహించే ఆయా ప్రాంతాలలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పేరుప్రఖ్యాతలను సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ రాజు, ఏపీవో శంకర్, సూపరింటెండ్ ప్రవీణ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకులు శంకర్ మృతి

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
సీపీఎం ఇల్లెందు ఉమ్మడి డివిజన్ నాయకులు కూకట్ల శంకర్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు సీపీఎం నాయకులు అబ్దుల్ నభి, తాళ్లూరి కృష్ణ పేర్కొన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న శంకర్ హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. మృతదేహం శుక్రవారం రాత్రి వరకు ఇల్లెందుకు చేరుకుంటుందని పేర్కొన్నారు. బొగ్గుగని కార్మికుడిగా ఇల్లెందు, సత్తుపల్లి, గోదావరిఖని ఏరియాలలో పనిచేశాడని సిఐటీయూ యూనియన్‌లో ఆయన రాష్ట్ర స్థాయి నాయకుడిగా గుర్తింపును సాధించారని తెలిపారు.

# గుండాలలో టీజీఎస్ఆర్టీసీ కార్గోసేవలు ప్రారంభం

*గుండాల, ప్రభాతవార్త:*
గుండాలలో టీజీఎస్ఆర్టీసీ కార్గో సేవలను ప్రముఖ వ్యాపార వేత్త మానాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. శుక్రవారం కొత్తగూడెం, మణుగూరు డిపోల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు బి.హనుమ, ఉపేందర్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ వస్తువులను అతి తక్కువ వ్యయంతో పాటు వేగంగా గమ్య స్థానాలకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. కార్గో సర్వీసులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్గో పార్శిల్, కొరియర్ సర్వీసులను పూర్తిగా ఆన్‌లైన్ చేశామని, బుకింగ్, చెల్లింపుల వివరాలు ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చని తెలిపారు. ఆర్డర్ బెక్ చేసేడప్పుడు, రీచ్ అవ్వగానే వెహికిల్ నంబర్‌తో సహా ఇతర వివరాలను ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ట్రాకింగ్ ద్వారా ఆర్డర్ చేసిన వస్తువు ఎప్పుడు వస్తుంది అనే విషయాన్ని ట్రాకిర్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కార్గో సర్వీస్ ఉదయం 8గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ఉంటుందని పూర్తి వివరాలకు ఏజెంట్ నాగర్జును నియమించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకై ఫోన్ నెం.9502142298కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.



# పెద్దవాగు ప్రాజెక్టు రింగు బండ పనులకు శంకుస్థాపన

## కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పెదవాగు ప్రాజెక్టు వద్ద రింగుబండ పనులకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పెదవాగు ప్రాజెక్టు కట్ట తెగిపోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఎమ్మెల్యే జారె సమస్యను వివరించగా తాత్కాలిక మరమ్మత్తులకు నిధులు విడుదల చేశారు. ఈ మేరకు ప్రాజెక్టు వద్ద రింగుబండ పనులు జారె ప్రారంభించారు. అనంతరం జారె మాట్లాడుతూ భారీ వర్షాలతో పెదవాగు ప్రాజెక్టు కట్ట తెగిపోగా జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. జరిగిన నష్టాన్ని సంబంధిత శాఖల ద్వారా పూర్తిగా అంచనా వేసిన తరువాత ప్రభుత్వం ఒక ఆలోచనకు వచ్చిందన్నారు. అంతే కాకుండా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు పర్యటించి ప్రాజెక్టుకు జరిగిన నష్టం, రైతులకు ఎంత నష్టం జరిగింది, పంటలు ఏమి దెబ్బతిన్నాయో అధికారులతో సమీక్షలు నిర్వహించారని అన్నారు. ఈక్రమంలో ప్రాజెక్టు నష్టాన్ని పూడ్చే విధంగా ఒక ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా ప్రాజెక్టుకు జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రిని కలవగా వెంటనే స్పందించిన వారు తాత్కాలిక మరమ్మత్తుల కింద రూ.3.5కోట్ల నిధులు మంజూరి చేస్తూ జీఓ విడుదల చేశారని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహించి రైతులకు సాగు నీరు అందిస్తామని ఎమ్మెల్యే జారె అన్నారు. అంతే కాకుండా వెంటనే నిధులు మంజూరి చేసినందుకు గాను ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, ఇరిగేషన్ అధికారులు, ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్‌కు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు బాధ్యత వహించాలి

## -ఎన్‌కౌంటర్‌కు నిరసనగా 29న బంద్ పాటించాలి



*గుండాల, ప్రభాతవార్త:*

దామరతోగు-రంగాపురం మధ్య జరిగిన ఏకపక్ష కాల్పులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక పార్టీ నాయకులే బాధ్యత వహించాలని మావోయిస్టు కార్యదర్శి వెంకటేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రటనలో ఆయన పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మందు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని వాగ్దానం చేసి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో కలిసి సంయుక్తంగా మావోయిస్టు పార్టీని నిర్మూలించేందుకు కగార్ దాడిని తీవ్రతరం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వందలాది బలగాలతో ఒక సెక్టార్‌ను చుట్టుముట్టి దామర్‌తోగు-రంగాపురం మధ్యలో దళంపై ఏకపక్ష దాడి చేశారన్నారు. ఆదాడిలో నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ అమరుడయ్యాడని తెలిపారు. అధికారం చేపట్టిన నాటి నుంచే అటవీ ప్రాంతాలలో, గ్రామాలలో నిరంతరం గాలింపులు, చెక్ చేయడం, డ్రోన్స్, సైనిక హెలికాప్టర్స్ తిప్పడం, నిబంధనలను పెట్టడం, పౌరహక్కుల నాయకులు, ఉద్యమ నాయకులను, ప్రజలను బెదిరించడం అరెస్టు చేసి జైలులో పెట్టడం చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలోనే స్విట్జర్లాండ్‌లోని థావోస్‌కి వెళ్లి వరల్డ్ ఎకనామిక్స్ ఫోరమ్ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐదుగురు బృందం అదానీ, విదేశీ పారిశ్రామిక ప్రతినిధులతో నాలుగు రోజులు సమావేశమై అనేక ఒప్పందాలు చేసుకున్నారన్నారు. దేశ, విదేశీ పరిశ్రమలకు అన్ని రకాల రాయితీలను కల్పిస్తామని రాష్ట్ర ఆర్థిఖ పరిస్థితి మెరుగుపడుతుందని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతాయని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాడన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొని ఎన్నడూ లేని విధంగా 37,870 వేల కోట్ల పెట్టుబడులను, ఎంఓయూలను కుదుర్చుకున్నాడని అందులో అధానీ ప్రధాన వాటాదారుడిగా ఉన్నాడన్నారు. ఈ ఒప్పందాలు అమలు చేయాలంటే ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న ప్రజాసంఘాలను, మావోయిస్టు పార్టీని నిర్మూలించేందుకు దాడులు చేస్తున్నాడని అన్నారు. ఈ క్రమంలోనే ఈ నెల మొదటి వారంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీసీఎం బట్టి విక్రమార్క కలిశారని మావోయిస్టు పార్టీతో ప్రమాదం ఉన్నందున అణిచివేయడానికి అదరపు బలగాలు కావాలని బార్డర్ ఫోర్స్‌తో ములుగు జిల్లా వెంకటాపురం మండలం, అలుబాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొండవాయిలో క్యాంపులు పెట్టాలని దానితో పాటు మంచిర్యాల జిల్లా ఆసిఫాబాద్‌లో క్యాంపులు పెట్టాలని అందులో బాగంగా నిధులను కేటాయించాలని కోరినట్లు పేర్కొన్నారు. చత్తీస్‌ఘడ్-తెలంగాణ బార్డర్‌లో ఎప్రిల్ 6న జరిగిన పిట్టబడా ఎన్‌కౌంటర్, ఈనెల 19న ఎలిమిడి అడవిలో జరిగిన ఎన్‌కౌంటర్, దామరతోగు రంగాపురం వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లు పెట్టుబడి దారుల ఒప్పందాల అమలులో బాగమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8నెలల్లోనే నిరుద్యోగులు, విద్యార్థులు, సింగరేణి కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజల ఉద్యమాల చేస్తున్నారు. ఉద్యమాలు చేస్తున్న వారిపై లాఠీలతో సమాదానం చెబుతూనే ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న ప్రజాసంఘాలను వివిధ సమస్యలపై ఉద్యమిస్తున్న ప్రజలపై, మాయిస్టు పార్టీపై దాడులు చేస్తున్నారు. ఈ దాడులను ప్రజాస్వామిక వాదులు, ప్రగతిశీల మేథావులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు దామర్‌తోగు-రంగాపురం మధ్య జరిగిన ఏకపక్ష కాల్పులను ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈ నెల 29న ములుగు, భూపాలపల్లి జిల్లాల బంద్ పాటించాలని పిలుపునిచ్చారు.

## వసతి గృహాలలో పరిశుభ్రతను పాటించాలి: చైర్మెన్

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



ఇల్లెందు పురపాలకం పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహాలను ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ యాదగిరి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వసతి గృహాల్లో పారిశుద్ధ్య పరిస్థితిని, డ్రైనేజీలను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ విద్యార్థినులు వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు తీవ్రతరమవుతున నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలను పాటించాలని పేర్కొన్నారు. ఏ మాత్రం అస్వస్తకు గురైనా వెంటనే వార్డెన్‌కు తెలియజేసి వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాలన్నారు. అంతే కాకుండా హాస్టల్లలో రెండు రోజులకు ఒకసారి తప్పని సరిగా బ్లీచింగ్‌తో పాటు దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని పురపాలక సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తార, మేనేజర్ అంకుశ్‌షావళి, జవాన్లు ప్రకాశ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు కొమ్ముల అలంకరణలో అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, జూలై 26 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గుర్రాలచెర్వు గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం భక్తులు ఆషాడ మాస ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయంలో అమ్మవారు భక్తులకు పసుపు కొమ్ముల అలంకరణలో అలంకరణలో దర్శనమివ్వడం జరిగింది. అమ్మవారికి భక్తులు ఆషాడ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## విద్యార్థులకు పుస్తకాలు, కంబాక్స్‌లు వితరణ



*దమ్మపేట, జూలై 26 ప్రభాతవార్త:*

సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని గణేష్‌పాడు, సీతారాంపురం, పట్వారిగూడెం గ్రామాలలో గల పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం నోట్ పుస్తకాలు, కంబాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ళ సుధారాణి మాట్లాడుతూ ఈ మూడు పాఠశాలలు మారుమూల ప్రాంతాల్లో ఉండటం, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు పేదలు కావడంతో వారికి తనవంతుగా వీటిని వితరణగా అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఇదే క్రమంలో విద్యార్థులను పనులకు పంపకుండా పాఠశాలలకు పంపించాలని సూచించారు.

## పాకలగూడెంలో వైద్య శిబిరం



*అశ్వారావుపేట రూరల్, జూలై 26 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాకలగూడెం గ్రామంలో అశ్వారావుపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్యులు డాక్టర్ రాందాస్ ఆధ్వర్యంలో 29 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు వైద్యాధికారి ఆరోగ్య అవగాహన కల్పించారు. గృహ సముదాయాల్లో వర్షపు నీరు నిల్వలను ఎలా తొలగించుకోవాలో తెలియజేశారు. జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్యకేంద్రాన్ని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆరోగ్య సహాయకులు విజయలక్ష్మి, జయ, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

## వాసవి మాతకు చీర సారె సమర్పణ



*దమ్మపేట, జూలై 26 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాతకు మండల కేంద్రం దమ్మపేటలో ఆషాడ శుక్రవారం పురస్కరించుకొని చీర సారెను సమర్పించారు. ఈ నేపథ్యంలో భక్తులు చీర సారెతో మేళ తాళాలతో అయ్యప్ప దేవాలయంకు చేరుకొని ఆలయంలో గల వాసవి మాత ఆలయానికి చీరసారెను సమర్పించి కుంకుమ పూజలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య భక్తులు అనేక మంది పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# కార్గో సేవలు ప్రారంభం



**కారేపలి, జూలై 26, ప్రభాతవార్త :**
మండల కేంద్రం కారేపల్లి సినిమా సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు ఏసిన కార్గో సేవలను కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావులు శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కారేపల్లి సినిమా హాల్ సెంటర్‌లో సహదేవ్ కాంప్లెక్స్ నందు ఏజెంట్ పెద్దిరాజు ఫణిందర్ ఆధ్వర్యంలో కార్గో సేవలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ సేవ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ద్వారా అనేక కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలకు చేర్చుతుందన్నారు. కారేపల్లి నుంచి ఏదైనా రవాణా చేయాల్సి వస్తే ఖమ్మం, ఇల్లందు వెళ్ళే రోజులకు ఇక సెలవు అన్నారు. కార్గో సేవలతో తక్కువ వ్యయంతో దూరప్రాంతాలకు అవసరమైన లగేజీని సులభతరంగా రవాణా చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా ఏజెంట్ ఫణిందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు సైతం కార్గో సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు పార్సిల్ స్వీకరించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ ఆర్టీసి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి వీరభద్రం, ఎస్కె మునీర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు రాయల చంద్రశేఖర్

**ఆయన జీవితం ఎందరికో ఆదర్శం...**

**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి**



**కారేపల్లి, జూలై 26, ప్రభాతవార్త :**
సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ 50ఏళ్ళ విప్లవ జీవితం ఎంతో గొప్పదని, మరేందరికో ఆదర్శనియమని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య శుక్రవారం పేర్కొన్నారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన రాయల చంద్రశేఖర్ సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ..... రాయల చంద్రశేఖర్ 50ఏళ్ళ విప్లవ జీవితం ఎంతో గొప్ప ఆచరణీయమైనదని, పార్టీకి కట్టుబడి నిబద్ధతగా పనిచేయడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. రాజకీయంగా సిద్ధాంతపరంగా సరైన ప్రజాపంథా కోసం నిలబడ్డతీరు ఏళ్ళపాటు ఎన్నో ఆటుపోట్లను దాడులను విమర్శలను, వేధింపులను ఎదుర్కొని తట్టుకొని ధైర్యంగా నిలబడిన చంద్రశేఖర్ మరణించడం విషాధకరమని, విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్య జీవితానికి సైతం వెళ్ళి సత్తుపల్లి, మణుగూరు, అశ్వాపురం ప్రాంతాల్లో ప్రతిఘటన దళాలలో ఎమర్జెన్సీ అనంతరం లీగల్‌గా ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ జిల్లాలో వీరి కుటుంబం మొత్తం విప్లవోద్యమంతో తెలంగాణ సాయుధ పోరాటంతో పెనవేసుకొని ఉన్నదని అన్నారు. ఢిల్లీలో జరిగిన 3 రైతాంగ నల్లచట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని, తెలంగాణ రైతాంగం ఉద్యమాలకి నాయకత్వం వహిస్తూ విప్లవోద్యమంలో ముందున్న చంద్రశేఖర్ ఆకస్మిక మరణం బారత్ విప్లవోద్యమానికి తీరని లోటని వారు అన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 28న వైరా రోడ్డు ఎస్ఆర్ గార్డెన్‌లో సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ, డివిజన్ నాయకులు గుమ్మడి సందీప్, గుగులోత్ తేజనాయక్, ఎన్వీ రాకేష్, మండల నాయకులు భాస్కర్, లకుపతి, రంగ్య, పులకాని సత్తిరెడ్డి, రావుల నాగేశ్వరరావు, తాటి పాపారావు, కొయ్యల శ్రీనివాస్, వేములపల్లి వీరన్న, వెంకటేశ్వర్లు, అనసూయ, సరోజిని, కనకరారజు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎమ్మెల్యే రాందాస్ పరామర్శ



**కారేపల్లి, జూలై 26, ప్రభాతవార్త :**
కారేపల్లి మండలం రొట్టేమాకిరేవు గ్రామానికి చెందిన పృధ్వీ నాయుడుకి జాండిస్ వలన హైదరాబాద్‌లోని వెల్నెస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన వైరా ఎమ్మెల్య మాలోత్ రాందాస్ నాయక్ శుక్రవారం హాస్పిటల్‌కు వెళ్ళి పృధ్వీ నాయుడును పరామర్శించి, అక్కడే ఉన్న డాక్టర్లుతో పీధ్వీ యొక్క ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పృధ్వీకి మనోధైర్యం కల్పించి, త్వరలోనే కోలుకుంటారని, ధైర్యంగా ఉండలని సూచించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్వర్గీయ మేదరి వెంకటేశ్వర్లు, కుమారుడు మేదరి రాజా, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు), షేక్ తౌహీద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధినికి ఆర్ధిక చేయూత

**వైరా,జులై26,ప్రభాతవార్త:**
వైరా మండలం సోమవరం గ్రామానికి చెందిన కొండబోలు సురేష్ ఆర్ధికంగా ఒక బీద విద్యార్ధినిని ఆదుకున్నారు. భూక్యా లావణ్య ఆర్ధికంగా వెనుకబడి ఉన్నప్పటికిని ఎంతో పట్టుదలతో ధాతల సహాయంతో కొణిజర్ల మండలం తనికెల్ల గ్రామానికి చెందిన ఎన్ఐటి వరంగల్‌లో బిటెక్ 3వ సంవత్సరం సిఈసి చదువుతుంది. బీద విద్యార్ధిని లావణ్యకు చదువుకై ప్రముఖ ప్రవాస భారతీయులు కొండబోలు సురేష్ పంపిన రూ.10వేలను అందజేస్తూ భవిష్యత్తులో ఇంకా కష్టపడి ఉన్నత స్థానానికి చేరారని ఉపాధ్యాయులు జివి. నరసింహారావు, ప్రకాష్ రావు, పెనుగొండ ఉపేంద్రరావు, గోపాలరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ రాము, కట్ల సురేష్, తల్లి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కళాశాలలో వన మహోత్సవం



**వైరా,జులై26,ప్రభాతవార్త:**
స్ధానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆద్వర్యంలో ఏక్‌ఫెడ్ ఆకె నామ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కళాశాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన వాటిని సంరక్షించాలని పచ్చని ప్రకృతి ద్వారా మానవజాతి మనుగడ ఉంటుందని లేకపోతే రాబోయే కాలానికి ప్రాణవాయువు సమస్య ఎదురవుతుందని అందుకని ఈచ్ వన్ ప్లాంట్ నినాదంతో మొక్కలు నాటి పోషణ కూడా చూడాలని ముఖ్యంగా విద్యార్థుల మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లో తెలియజేయాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తీసుకొని ఈ వన మహోత్సవంలో అందరిని భాగస్వాములు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, కృష్ణారావు, నాగలక్ష్మి, వేణు, చైతన్య, మజీద్ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వనమహోత్సవం



**కారేపల్లి, జూలై 26,, ప్రభాతవార్త :**
మండల పరిధిలో గల అప్పాయిగూడెం గ్రామం వద్ద శుక్రవారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. అప్పాయిగూడెం నాబార్డ్ గోదాంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వనమహోత్సవం అనేక రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ.... జిల్లా అదికారుల ఆదేశాల మేరకు గోదాముల వద్ద మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్ శ్రీనివాసరావు, సిబ్బంది సిహెచ్ లక్ష్మయ్య, వై మధు, ఎస్‌కె మునీర్, జి రంజిత్, కె శ్రీనివాసరావు, ఎం సదానందం, పి హరికృష్ణ, బి చంద్రశేఖర్, స్దానిక పంచాయితీ కార్యదర్శి నాగలక్ష్మి, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన విద్యా రంగం కేటాయింపులు పెరగలేదు....

**కారేపల్లి, జూలై 26,, ప్రభాతవార్త :**



ప్రభుత్వాలు మారిన విద్యా రంగం కేటాయింపులు పెరగలేదని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు ఆరోపించారు. దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురి అవుతూ వస్తుంది. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక 2014 బడ్జెట్‌లో 10.8శాతం విద్యా రంగానికి నిధులు కేటాయించగా అదే క్రమేణా తగ్గుతూవస్తూ ఈసారి 7.31శాతం రూ. 21,292 కోట్ల నిధులు మాత్రమే కేటాయించారు. దేశంలో ఢిల్లీ 22శాతం, అస్సాం 20శాతం, హిమాచల్ ప్రదేశ్ 19శాతం, బీహార్ 19.7శాతం, రాజస్దాన్ 19.5శాతం, చత్తీష్‌గఢ్ 19.4శాతం మన కన్నా అత్యధిక నిధులు విద్యా రంగానికి కేటాయిస్తున్నాయి. భారతదేశంలో మొదటి 20రాష్ట్రాల్లో అతి తక్కువ విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు తెలంగాణాలో మాత్రమే జరిగాయి. ఈ బడ్జెట్ కేటాయింపులు ప్రభుత్వ విద్యా రంగాభివృద్ధికి ఏ మాత్రం సరిపోవని తెలియజేస్తూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణకు బడ్జెట్‌లో కనీసం 20శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ

**వైరా,జులై26,ప్రభాతవార్త:**
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైరాలోని బ్రాహ్మణపల్లి అగ్రహారంలో ఉన్న ఫిషరీస్ కాలనీ పాఠశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన విద్యార్ధిని, విద్యార్ధులకు బుక్స్, పెన్నులు, పెన్సిల్‌లు, ఎరైజర్స్‌ను అందించారు. గతంలో కూడా పాఠశాలలకు బుక్స్ అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు, బీరువాలు, డ్రస్సులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలోక్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, ట్రెజరర్ మరికంటి రాంగోపాల్, చింతోజు నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు, తాటికొండ రాము, కట్ల సురేష్, మిట్టపల్లి రాఘవరావు, నర్సింహారావు, రామకృష్ణ, ఫణితి ఉషారాణి, రజిని పాల్గొన్నారు.

# సాయి స్ఫూర్తిలో యాక్సెంచర్ ఐటి రిక్రూట్మెంట్

## ఉద్యోగాలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థినులు





*సత్తుపల్లి, జూలై 26, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని బి. గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో యాక్సంచర్ అమెరిక్ బహుళజాతి వృత్తి పరమైన సేవల సంస్థ చెన్నైం వారిచే శుక్రవారం ఆఫ్లైన్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని కళాశాల

ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ఈ డ్రైవ్కు కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్నటువంటి అన్ని బ్రాంచ్ల నుండి విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో ప్రీ -ప్లేస్మెంట్ టాక్, టెక్నికల్ అప్టిట్యూడ్ టెస్ట్, కోడింగ్ స్కిల్స్, ఎవాల్యుయేషన్, టెక్నికల్ హెచ్ఆర్ వన్ టూ వన్ ఇంటర్వ్యూల ద్వారా మొత్తం 42 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో తుది జాబితాకు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ అర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (సిఎస్ఎం) నుండి పులగం లక్ష్మీ ప్రసన్న, కిష్టం మానసలు అర్హత సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ శేషారత్నకుమారి తెలిపారు. వీరు ఏ1 ఇంజనీర్, ఎంబెడెడ్ సిస్టం డిజైన్ ఇంజనీర్ కేటగిరిలో ఉద్యోగాలకు ఎంపికయ్యారని వీరికి జీతం 4.6 ఎల్పిఎ ఇవ్వడం జరు గుతుందని ఆమె తెలిపారు. విద్యార్థులకు మెడికల్ స్క్రీనింగ్ పూర్తి చేయడం మరియు బీటెక్ పూర్తయిన వెంటనే ఉద్యోగానికి తీసుకోబడతారని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారని ఆమె తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డా. శేషారత్న కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు, సంస్థలు ప్రతిభావంతులైన విద్యార్థినీ,విద్యార్థులను ఒడిసి పట్టుకునేందుకు అనుసరిస్తున్న విధానమే రిక్రూట్మెంట్ డ్రైవ్లు అని అన్నారు. రిక్రూట్మెంట్ పరంగా ఇప్పుడు యువత ముందు ఎన్నో అవకాశాలు మరెన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. విద్యార్థుల్లో వీటి పట్ల సరైన అవగాహన లేకపోవడంతో అవకాశాలను అందిపుచ్చుకోలేక పోతున్నారని ప్రతిభా వంతులు ఎక్కడున్నా గుర్తించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశమే. రిక్ర్యూట్మెంట్ డ్రైవ్లపై విద్యార్థినీ, విద్యార్థులు అవగాహన పెంచుకొని కంపెనీల, సంస్థల అఫర్లను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెటిరో డ్రగ్ పార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఎ డ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విదలు ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను వర్చువల్గా అభినందనలు తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీటెక్ అన్ని బ్రాంచ్ల చివరి సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా సంవత్సం ముగిసిందని, తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే నిర్దిష్టమైన లక్ష్యంతో ఉన్నతమైన విలువలు కలిగిన సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో రిక్ర్యూట్మెంట్ డ్రైవ్ను ప్రారంభించడం జరిగిందని ఇందులో భాగంగానే ఈ రిక్ర్యూట్మెంట్ డ్రైవ్లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు విద్యార్థినులకు అభినందనలు తెలియజేశారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.డిఎన్వి కృష్ణారెడ్డి, అన్ని బ్రాంచ్ల విభాగాధిపతులు మరియు రిక్ర్యూట్మెంట్ ( డైవ్ కో ఆర్డినేటర్స్ విద్యార్థులకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# ప్రైవేట్ రక్తపరీక్ష కేంద్రాల యాజమాన్యం నిబంధనలు పాటించాలి

### - డిప్యూటి అండ్ హెచ్ఓ సీతారాం

*కల్లూరు, జులై 26, ప్రభాతవార్త*

ప్రైవేట్ రక్తపరీక్ష కేంద్రాల యాజమాన్యం తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని డిప్యూటి అండ్ హెచ్ఓ సీతారాం తెలిపారు. శువ్రారం కల్లూరులోని ప్రైవేట్ రక్త పరీక్షా కేంద్రాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తప్పుడు నివేదికలు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయవద్దని, డెంగ్యూ అనుమానిత కేసులో ఉన్న ఎడల ప్రభుత్వాసుపత్రికి పంపించాలని, ప్రభుత్వం



నిర్ణయించిన ధరలను మాత్రమే ప్రజల వద్ద ఫీజు వసూలు చేయాలని, అన్ని రక్త పరీక్ష కేంద్రాలు వైద్య ఆరోగ్యశాఖ అనుమతితో మాత్రమే నిర్వహించాలని, గడువు దాటిన పరీక్ష కేంద్రాలు క్రమం తప్పకుండా రెన్యువల్ చేయించుకోవాలని, నిబంధనలు పాటించాలని కేంద్రాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న రక్తపరీక్షా కేంద్రాలకు షోకాజ్ నోటీసులు జారీచేయడం జరిగిందని, న్యూ ప్రతాప్ ల్యాబ్ నందు బయో కెమిస్ట్ లేకుండానే అనలైజర్ నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేసి నోటీస్ ఇవ్వడం జరుగుతుందని డిప్యూటి అండ్ హెచ్ఓ సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నవ్యకాంత్, కమ్యూనిటీ హెల్త్ అధికారి రేవతి, పర్యవేక్షకులు రామారావు, ఛార్లెస్లు తెలిపారు.

## కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్గా భాగం నీరజ

*కల్లూరు, జులై 26, ప్రభాతవార్త*



కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్గా భాగం నీరజ నియమించబడినట్లు మార్కెట్ కమిటి కార్యదర్శి పంతులు తెలిపారు. అగ్రికల్చర్ కోఆపరే షన్ శాఖ ద్వారా ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా రాజుబోయిన కోటేశ్వంరావు (పెనుబల్లి), పోతురాజు కిషోర్ (మండాలపాడు), బాణోత్ బాలాజీ నాయక్ (చిన్నా తండా), కర్రి వెంకటేశ్వరరావు (కొత్త కారాయిగూడెం), రెడ్డి వెంకట కృష్ణారావు (చిన్న కోరుకొండి), లింగబోయిన పుల్లారావు (చంద్రుపట్ల), ఏటుకూరి హరీష్ చౌదరి (తాళ్ళపెంట), కర్నాటి శ్రీనివాసరెడ్డి (చింతగూడెం), దేవరపల్లి నాగమణి (లింగాల), దారా రామారావు (కల్లూరు), దొడ్డపనేని శ్రీనివాసరావు (ఎర్రబోయినపల్లి), బందెల మల్లీశ్వరి (పుల్లయ్య బంజర), సయ్యద్ నబీ (కల్లూరు) తదితరులను మార్కెట్ కమిటి కార్యవర్గంగా నియమించినట్లు ఆయన తెలిపారు. శ్రావణ మాసంలో నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టనున్నట్లు చైర్మన్ భాగం నీరజ తెలిపారు.

## అంజనాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి



*తల్లాడ, జులై 26, ప్రభాతవార్త*

౦ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో శుక్రవారం ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకరరావు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పులి కృష్ణయ్య, కేతినేని చలమయ్య, మాజీ వార్డు సభ్యులు బాల కోటయ్య, అంకోలు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పంపిణీ బాధ్యతగా చేయాలి

*వైరా,జులై26,ప్రభాతవార్త:*

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వైరా మున్సిపాలిటీలో ఇంటింటికి చేస్తున్న మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది భారంగా భావించకుండా బాధ్యతగా చేయాలని ఐద్వా వైరా ప్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత కోరారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్లో ఇంటింటికి పంపిణీ చేసిన మొక్కలను మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యంగా ఇళ్ళ ముందు పడేయడం వలన చాలా మొక్కలు విరిగిపోయి పెంచడానికి పనికిరాకుండా పోయాయని, కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా ప్రజాధనం వృధా కావడంతో పాటు పర్యావరణ పరిరక్షణ లక్ష్యం మొక్క దశలోనే చనిపోతుందని అన్నారు. మొక్కలు పెంచడంతో పాటు పంచడం కూడా సామాజిక బాధ్యతగా భావించాలని, మొక్కల పంపిణీని మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేయాలని ఒక ప్రకటనలో కోరారు.





**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## "కార్గిల్ విజయ దివస్ " విజయోత్సవ ర్యాలీ



*సత్తుపల్లి, జూలై 26, ప్రభాతవార్త:*

సత్తుపల్లిలోని జేవీఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా. కె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మరియు ఎన్సిసి కేర్ టేకర్ నేతృత్వంలో ఎన్సీసి కేడేట్స్, విద్యార్థులు శుక్రవారం "కార్గిల్ విజయ్ దివస్" విజయోత్సవ ర్యాలీని ప్లకార్డులతో చేతబూని పలు నినాదాలు చేస్తూ కళాశాల ప్రాంగణం నుండి సత్తుపల్లి సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. విజయ్ కుమార్ మాట్లాడుతూ 2024, జూలై 26 న జరుపుకునే కార్గిల్ దివస్ పాకిస్థాన్ పై భారత జవాన్లు విజయం సాధించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా " రజత్ జయంతి" గా ప్రత్యేకతను సంతరించుకుందని ఆయన తెలియజేశారు. జమ్మూకాశ్మీర్ జిల్లాలోని భారత సరిహద్దు ప్రాంతంలో పాకిస్తానీ దళాలు చొరబాటుతో " ఆపరేషన్ విజయ్" గా ప్రారంభమైనయుద్ధం దాదాపు 3 నెలలు తరువాత పాకిస్తాన్ చొరబాటుదారులను తరిమికొట్టడంలో 527 మంది భారత జవాన్లు అమరత్వంతో జూలై 26న 1999న విజయాన్ని సాధించిందన్నారు. వారి ధైర్య సాహసాలకు, త్యాగాలకు ప్రతీకగా వారి విజయాన్ని గుర్తు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించుకుంటున్నామని ప్రిన్సిపల్ డా. విజయ్ కుమార్ తెలియజేశారు. డా. ఎ సారంగపాణి ఆధ్వర్యంలో అధ్యాపకులు ఎం. రాంబాబు, బంగారి, మధు సరిన్, ఎన్సీపి క్యాడెట్స్, కళాశాల విద్యార్థులు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

## సార్వత్రిక విశ్వవిద్యాలయం తరగతులు ప్రారంభం

*సత్తుపల్లి, జూలై 26, ప్రభాతవార్త:*

స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా. బిఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రం నందు విద్యనభ్యసిస్తున్నటువంటి ప్రథమ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు తరగతులు ( పారంభమైనట్లు అధ్యయన కేంద్రం సమన్వయ కర్త పల్ల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 28-7-2024 నుండి ప్రతి ఆదివారం 18-8-2024 వరకు తరగతులు నిర్వహించడుతాయని తెలియజేశారు. వివరాలకు 7382929742 నెంబర్ను సంప్రదించాలని కోరారు.

## బెల్లంకొండకు ఇంటర్నేషనల్ సర్టిఫికేట్ బహుకరణ



*తల్లాడ, జులై 26, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు జులై నెలలో పది మంది నూతన సభ్యులకు లయన్స్ క్లబ్ సంస్థలో సేవ చేసుకునే భాగ్యం కల్పించినందుకు శుక్రవారం హైద్రాబాద్లో లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ అధ్యక్షులు లయన్ ఫ్యాబ్రికో ఓలిరియా లేడి అమరిలియాస్ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సర్టిఫికేట్, ప్రెసిడెంట్ ఫిన్ బహుకరించారు. వీరికి సహకరించినందుకు డిసి దారా శ్రీనివాసరావుకు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పిన్ బహుకరించారు. అందుకుగాను లయన్స్ క్లబ్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

# బెల్ట్‌షాపుల వ్యర్థాలతో మురుగనీరు సరఫరాకు ఆటంకం

## -ఇబ్బందులు పడుతున్న గ్రామాల ప్రజలు -ఎక్సైజ్ అధికారికి ఎంపిడివో యర్రయ్య వెల్లడి -మొక్కుబడిగా జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం





*నేలకొండపల్లి, జూలై 26 ప్రభాతవార్త:* గ్రామాలలో ఉన్న మద్యం బెల్ట్‌షాపులలో తాగి పారేసిన ప్లాస్టిక్ గ్లాసులు, గాజు సీసాల వ్యర్థాలతో సైడ్ డ్రయిన్స్ నిండిపోయి మురుగునీరు ప్రవహించకుండా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు, అనారోగ్యం బారిన పడుతున్నారని, ఈ విషయమై ఎక్సైజ్‌శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో స్థానిక ఎక్సైజ్‌శాఖ అధికారి ఒకరు తమ ఎక్సైజ్‌శాఖ ప్రగతి నివేదికను చదివి వినిపించేందుకు రాగా ఎంపిడివో యం.యర్రయ్య పై విధంగా స్పందించారు. బెల్ట్‌షాపుల నిర్వాహకుల వలన గ్రామాలలోని మురుగు కాల్వలలో ప్లాసిక్ గ్లాసులు, గాజు సీసాల వ్యర్థాలతో బాగా నిండిపోతున్నాయని, ఫలితంగా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయని గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఫిర్యాదు చేస్తున్నారని ఎంపిడివో యం.యర్రయ్య చెప్పారు. స్థానిక ఎంపిపి వజ్జ రమ్య అధ్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం కేవలం మొక్కుబడిగా సాగింది. వివిధ ప్రభుత్వశాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిపోయింది. కాగా, వచ్చే ఆగస్టు 8వ తేదీన ఎంపిటిసి మెంబర్‌ల పదవీకాలం ముగిసి పోనుండటంతో మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశం యధావిధిగా సాగిపోయింది. అయిదేళ్ళ కాలంలో తాము ఎన్నో పర్యాయాలు అనేక సమస్యల పరిష్కారం కోసం జనరల్ బాడీ సమావేశం లలో గొంతెత్తి మొత్తుకున్నా ఏఒక్కటి పరిష్కారంకు నోచుకోలేదని, ఈ సమావేశంలో మాట్లాడటం వలన ఏమాత్రం ఉపయోగం లేదని నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య ఆవేదన వ్యక్తం చేసారు. నేలకొండపల్లి గ్రామంలో శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల వలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందని వాటి విషయమై అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. నేలకొండపల్లి ఆర్‌టిసి బస్టాండ్‌ను ప్రయాణికుల సౌకర్యార్థం తిరిగి పునరుద్ధరణ చేసినట్లు ఖమ్మం ఆర్‌టిసి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఆకుతోట శ్రీనివాసరావు, స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ కంట్రోలర్ తుమ్మా ధనమూర్తి వెల్లడించారు. ఆర్‌టిసి బస్టాండ్‌ను మండలం లోని వివిధ గ్రామాల ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని వారు చెప్పారు. ఆర్‌టిసి బస్టాండ్‌లో వర్షపు బరద నీరు నిల్వ ఉండకుండా చేయడమే కాక, సిమెంట్ ప్లాస్టింగ్ చేయించే విధంగా మండల పరిషత్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, స్థానిక ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో శివ, మండల డిప్యూటి తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, జిల్లా ఫిషరీస్ ఎఫ్‌ఏ భానుప్రసాదు, ఎంఇవో బి.చలపతిరావు, నీటి పారుదలశాఖ డిఇ మన్మధరావు, ఐసిడిఎస్ సిడిపివో జే.బాలత్రిపుర సుందరి, నేలకొండపల్లి, రాజేశ్వరపురం విద్యుత్ ఏఇలు కే.రామారావు, డి.నారాయణరావు, స్థానిక మండల సెర్ఫ్ అధికారిణి బి.అశోకరాణి, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, పలువురు ఎంపిటిసి మెంబర్‌లు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలి



*నేలకొండపల్లి, జూలై 26 ప్రభాతవార్త:* రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి అధ్యక్షుడు కేవి రామిరెడ్డి అధ్యక్షతన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ కూలీలకు రోజువారీ కూలీ రూ.250 నుంచి రూ.300లు మాత్రమే ఇస్తుండటంతో అవి ఏమాత్రం సరిపోక కూలీల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు, పేదలకు ఇచ్చిన వాగ్దానం మేరకు నెలకు రూ.2,500లు జీవనభృతి, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12వేలు, కళ్యాణలక్ష్మీ పథకం క్రింద తులం బంగారం, లక్ష రూపాయల ఆర్థిక సహాయం, నెలవారీ ఆసరా పెన్షన్ రూ.4వేలు వెంటనే అమలు చేయాలని ఆయన చెప్పారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు పంట సహాయం అందించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం పనులను 150 రోజులకు పెంచాలని, రోజువారీ కూలీ రూ.600లు ఇవ్వాలని ఆయన డిమండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కంటు పుల్లయ్య, మహిళా సంఘం నాయకులు బెల్లం లక్ష్మీ, కేవిపిఎస్ నాయకులు పెద్దపాక మల్లేశ్వరరావు, వికలాంగుల సంఘం రాష్ట్ర సభ్యులు పి.పెరుమాళ్ళు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, మందడపు మురళీకృష్ణ, మున్నంగి లక్ష్మీ, సామాల మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలకు మహిళా శక్తిపై అవగాహన



*సత్తుపల్లి, జూలై 26, ప్రభాతవార్త:* సత్తుపల్లి మండల మహిళా సమాఖ్య ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళా శక్తి స్కీం ద్వారాఅభివృద్ధి తోడ్పాటుకు అర్హత ఉన్న సభ్యులను గుర్తించి బ్యాంకు లింకేజీ రుణాల పొందేందుకు శుక్రవారం శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిపిఎం శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మహిళా క్యాంటిన్, ఈవెంట్ మేనేజ్మెంట్,మిల్క్ యానిమల్స్, బాక్ యార్డ్ ఫౌల్ట్రీ, మధర్ యూనిట్, ఫోటో స్టూడియో, మెకానిక్ షాప్స్, నెట్ సెంటర్, తదితర చిన్న చిన్న వ్యాపారాల కోసం శ్రద్దగా ఉండి రెగ్యులర్‌గా ఉండే సంఘాల సభ్యులకు ఈ మహిళా శక్తి స్కీం ద్వారా లింకేజీలు ఇవ్వడం జరుగుతుందని వారిక అవగాహన కల్పించారు. మండలిలో 50 మందిని గుర్తించి

మొదటి విడతగా 20 మంది సభ్యులకు, ఆగస్టు మొదటి వారంలో గ్రేడ్ చేయించి అధికారులతో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వేంసూరు ఏపిఎంలు కెవి. సుబ్బారావు, బి. శ్రీనివాస్,

సీసీలు ఎస్. ప్రసాద్, షబ్బీర్, చెన్నారావు, తులసి, భాస్కర్, పి. రామారావు, ఎం శ్రీనివాస్, పి . కృష్ణయ్య, నరేందర్, డ్వాక్రా ఈవో రత్నకుమారి, వివోఏలు పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

**కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామేపల్లి గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి బి.తారాదేవి కోరారు.పంచాయితీ పరిధిలోని కామేపల్లి,గోపాలపురం, కొత్రతండ, పెద్దలచ్చతండ గ్రామాల్లో శుక్రవారం ముమ్మరంగా దోమల నివారణకు ఫాగింగ్ చేసిన్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## పైనంపల్లి సొసైటీలో ముగ్గురికి భీమా చెక్కులు పంపిణీ



*నేలకొండపల్లి, జూలై 26 ప్రభాతవార్త:* పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గ్రూప్ ఇన్స్‌రెన్స్ పథకం క్రింద ఇటీవల మృతి చెందిన ముగ్గురు సభ్యుల మృతిని పురస్కరించుకుని శుక్రవారం పైనంపల్లి పిఏసిఎస్ కార్యాలయం నందు మృతుల కుటుంబ సభ్యులకు గాను ఒక్కొక్కరికి రూ.50వేలు చొప్పున చెక్కులను ఆసంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు కలకుంట్ల శ్రీను, సభ్యులు చిట్ల భాస్కరరెడ్డి, ఎడవల్లి తిరపతయ్య, ఎడ్లపల్లి విజయభాస్కర్, చల్లగుండ్ల వెంకటరాములు, చల్లగుండ్ల వెంకటమ్మ, కుక్కల సామేలు, గండు శ్రీను, సొసైటి సిఇవో జగదీష్, సిబ్బంది రాంబాబు, ప్రవీణ్, అనసూయ, రైతులు మారగాని పద్మారావు, కలకుంట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా " ఆనంద్ "



*సత్తుపల్లి,జూలై 26, ప్రభాతవార్త:* సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పథవి సత్తుపల్లికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు దోమ ఆనంద్ బాబును వరించింది. సత్తుపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసి చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. డిగ్రీ వరకు చదివిన ఆనంద్‌బాబు పార్టీలో చురుకైన కార్యకర్తగా పని చేయడం వల్ల ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ గుర్తించి ఆయనకు సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గిరి పథవి కట్టబెట్టారు. దోమ ఆనంద్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల తో సైతం రాజకీయంగా వారితో మంచి సాన్నిత్యం ఉంది. గత రెండేళ్ల నుండి డా. మట్టా దయానంద్, డా. మట్టా రాఘమయిలతో కలిసి మెలసి తిరుగుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో డా. మట్టా రాఘమయి గెలుపు కోసం ఆనంద్‌బాబు విశేషంగా కృషి చేశారు. ఆయన పార్టీలో కష్టానికి ఫలితంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఈ పథవిని కట్టబెట్టారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ గత ఐదేళ్ల నుండి చైర్మన్‌గా కుర్చీ ఖాళీగా ఉంటూ వస్తుంది. ఈ మార్కెట్ కమిటీలోక సత్తుపల్లి, వేంసూరు మండలాలు కలిసి ఉన్న ఈ కమిటీకి ఏటా వ్యవసాయ పంటలైన వరి, మొక్క జొన్నలపై సెస్ రూపేనా రూ. 5 కోట్ల ఆధాయం సమకూ రుతుంది.

### నూతన చైర్మన్‌లను సన్మానించిన డా. మట్టా :

సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల నూతన చైర్మన్‌లను ప్రభుత్వం శుక్రవారం నియమించడంతో క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్ నూతన చైర్మన్‌లు అయిన దోమ ఆనంద్‌బాబు, భాగం నీరజలను శుక్రవారం సన్మానించారు. వీరితోపాటు 14 మంది డైరెక్టర్లను కూడా నియమించడం జరిగింది. ఇందులో 10 మంది రైతులు డైరెక్టర్‌లు కాగా, మరో ఇద్దరు వ్యాపార రంగానికి చెందిన వారిని నడిపల్లి శ్రీనివాసరావు, గుడిమెట్ల నాగలక్ష్మీలను డైరెక్టర్‌లుగా నియమించారు. పథవులు పొందిన వీరంతా వారి పథవీ కాలంలో పథవులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని డా. మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఈసందర్భంగా కోరారు అనంతరం వారిని శాలువాలు కప్పి సన్మానించారు

# బీ.ఎడ్ కోర్సుల్లో ప్రవేశం నిమిత్తం దరఖాస్తుల ఆహ్వానం

## ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత గిరిజన అభ్యర్థుల సంక్షేమం కొరకు భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రత్యేక గిరిజన బీఈడీ కళాశాలలో 2024 -2026 విద్యాసంవత్సరానికి గాను (26వ బ్యాచ్) రెండు సంవత్సరాలు బీ.ఎడ్, కోర్సులో ప్రవేశం నిమిత్తం ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంత గిరిజన పట్టభద్రుల నుంచి నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో ప్రవేశం కొరకు తెలంగాణకు చెందిన అభ్యర్థులు ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతములకు చెందిన గిరిజన పట్టభద్రులై ఉండాలని, డిగ్రీ పాసై కనీసం 40 శాతం మార్కులు సాధించి ఉండాలని, సంబంధిత డిగ్రీ పరీక్షల్లో సాధించిన మెరిట్‌ను బట్టి ఎంపిక చేయడం జరుగుతుందని, ప్రభుత్వ నియమాల ప్రకారం మహిళలకు ప్రత్యేక కేటగిరి వారికి సీట్లు రిజర్వ్ చేయబడ్డాయని, ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 14 ప్రకారం ఏప్రిల్ 12 2021, మే 19,2009 ప్రకారం పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ప్రాస్పెక్టస్ దరఖాస్తులు ఏటూరునాగారం, ఉట్నూరు, మన్ననూరు, ఐటిడిఏ కార్యాలయంలోను, గిరిజన బీఈడీ భద్రాచలం నందు ప్రాస్పెక్టస్, దరఖాస్తులు పొందవచ్చునని డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. దరఖాస్తులు పోస్టు ద్వారా పొందాలనుకున్న అభ్యర్థులు తమ సొంత అడ్రస్సు గల కవర్ (రూ.10లు స్టాంప్‌తో) ప్రిన్సిపల్, గిరిజన విద్యా కళాశాల భద్రాచలంకు పంపి పొందవచ్చునని, దరఖాస్తు, ప్రాస్పెక్టస్ క్షుణ్ణంగా చదివి దరఖాస్తులను సక్రమంగా నమూనా ప్రకారం పూర్తి చేసి తగు ప్రతులు జతచేసిన దరఖాస్తులు బీఈడీ కళాశాల భద్రాచలంకు 23 ఆగష్టు 2024 వరకు అందజేయాలని, మరిన్ని వివరాల కొరకు 8978477345 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డా.వీరునాయక్ తెలిపారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం





**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఉపాధి హామీ మీటింగ్‌లో

# వైస్ ఎంపిపికి అవమానం

**బోనకల్, జులై 26, ప్రభాతవార్త**



ఉపాధి హామీ మీటింగ్‌లో వైస్ ఎంపిపికి అవమానం జరిగిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ కార్యదర్శి దామళ్ల కిరణ్ స్థానికంగా ఉంటున్న వైస్ ఎంపిపి రమేష్‌కు ఫోను చేసి మీటింగ్ ఉందని రమ్మని పిలిచారు. మండల వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్ స్పందించి పదినిమిషాల్లో రెడీ అయి వస్తానని ఆయనతో చెప్పారు. పది నిమిషాల్లోనే మీటింగ్‌కు వెళ్లగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆయనతో మీటింగ్ అయిపోయిందని చెప్పారు. అంతలోనే మీటింగ్ అయిపోవడం ఏంటని కార్యదర్శిని వైస్ఎంపిపి అడిగారు. పది నిమిషాలు కూడా ఆగలేరా అంటూ కార్యదర్శిని ప్రశ్నించారు. ఈ కొద్దిదానికి తనను ఎందుకు పిలవాలని కార్యదర్శిని వైస్ ఎంపిపి అడిగారు. ఏదో ఫ్రెండ్‌షిప్‌లో పిలిచాను అని ఆయన అన్నాడు. అపుడు వైస్ఎంపిపి పంచాయతీ కార్యదర్శి కిరణ్‌ను మీ ఇంట్లో ఏదైనా ఫంక్షన్ ఉంటే ఫ్రెండ్‌షిప్‌గా పిలవాలి కాని, ఒక ప్రజాప్రతినిధిని మీటింగ్‌కి ఫ్రెండ్‌షిప్‌గా పిలవడం ఏందని కార్యదర్శిని వైస్ ఎంపిపి నిలదీశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి ఈ మీటింగ్‌కు నిన్ను పిలవాల్సిన అవసరం లేదని, పంచాయతీ కార్యాలయంలో ఉన్న ప్రజల ముందు నిర్లక్ష్యంగా మాట్లాడి ఆయనను అవమానించారు. దీనిపై వైస్ఎంపిపి ఘోర అవమానానికి గురయ్యాడు. ప్రజల ముందు ప్రజాప్రతినిధిని అవమానించిన పంచాయతీ కార్యదర్శి కిరణ్‌పై వైస్ఎంపిపి మండి పడ్డారు. మీడియా సమావేశంలో వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి కిరణ్ వైఖరిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని వైస్ ఎంపిపి అన్నారు. ప్రజా ప్రతినిధిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపిపి అధికారులను కోరారు.

# కంపెనీ క్వార్టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలి

## మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని కంపెనీ క్వార్టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఏరియాలో క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించకపోవడంతో అనేక క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. క్లీనింగ్ లేకపోవడంతో ఖాళీగా ఉన్న క్వార్టర్లలో నీరు నిల్వ ఉండి విపరీతంగా దోమల వ్యాప్తి చెందుతున్నాయన్నారు. సింగరేణి కార్మికులు, వారి కుటుంబసభ్యులు మలేరియా వంటి విషజ్వరాల భారిన పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం క్వార్టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి కార్మికులకు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు పవన్‌కుమార్, మస్తాన్, నాగేశ్వరరావు, ఇస్మాయిల్, రమేష్, మురళీకృష్ణ, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల ఆకలి కేకలు

- ఆర్థాకలితో అలమటిస్తున్న విద్యార్థులు
- ఉడికీ, ఉడకని అన్నం, కుళ్లిన కూరగాయల సరఫరా
- అమలు కానీ మెనూ చార్ట్
- సకాలంలో సప్లయ్ చేయని కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు
- పాఠశాలను సందర్శించిన డా. మట్టా, వైస్ చైర్ పర్సన్

**సత్తుపల్లి,జులై 26, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందని, వాటి అమలు తీరు ఈ విధంగా ఉందని ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేత డా. మట్టా దయానంద్‌లు ప్రభుత్వ బీసీ, ఎస్టీ, ఎస్సీ వసతి గృహాలలో విద్యార్థుల వసతి సౌకర్యం, వారి భోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయని సత్తుపల్లి పట్టణంలోని వసతి గృహాలతో పాటు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ వసతి గృహాలను ఇటీవల సందర్శించడం జరిగింది. సత్తుపల్లి పోస్టాఫీస్ సమీపంలోని ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాల కమ్ కళాశాలలో విద్యార్థులు ప్రభుత్వ మెనూ సక్రమంగా అమలు చేయకపోవడంతో విద్యార్థులు ఆర్థాకలితో ఆకలి కేకలతో అలమటిస్తున్నారు. ఈ పాఠశాల కమ్ కళాశాలలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు 329 మంది విద్యార్థులు చేరగా, ఇంటర్మీడియట్‌కు చెందిన విద్యార్థులు 89 మంది మొత్తం 329 మంది విద్యార్థులు ఈ పాఠశాల కమ్ కళాశాలలో మొత్తం 420 మంది విద్యను అభ్యసిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున పాఠశాలలో చేరి విద్యను అభ్యసిస్తున్న వీరికి ప్రభుత్వంమెనూ ప్రకారం రోజుడిచి రోజు గుడ్లు, పండ్లు, స్వీట్లు, వారానికోసారి చికెన్ మరియు ప్రతి రోజు స్నాక్స్, పాలు అందించాల్సి నటువంటి అధికారులు మెనూకు విరుద్ధంగా పెడుతున్నారని అదే కాకుండా ఉడికీ ఉడకని అన్నం, పప్పు సాంబార్ నీళ్లలా, కుళ్లిన కూరగాయలతో మా ముఖంపై పడేయటం వల్ల ఉడకని అన్నంతో కడుపునొప్పితో బాధపడుతూ మరోవైపు అర్థాకలితో అలమటిస్తున్నామని పాఠశాలకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణిల వద్ద విద్యార్థులు గగ్గోలు పెట్టారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు వెళ్లిన డా. మట్టా, సుజలరాణిలు వంట షెడ్లలో అన్నం, మరియు పప్పును పట్టుకొని పరిశీలించగా, మరియు అక్కడే నిల్వ ఉన్న కూరగాయలు, అరటిపండ్లను చూసి వారు హాస్టల్‌లోని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వంటకాలు మన ఇళ్లలో అయితే ఇలాగే వండుకొని తింటామా ? ఈ వంటలు ఏమిటి ..? ఈ కుళ్లిన పండ్లు ఏమిటని కాంట్రాక్టర్ సప్లయ్ చేసే విధానాన్ని డా. మట్టా, సుజలారాణిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చిన్నారులకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు విద్య కోసం అందిస్తుందని, పాఠశాలకు సప్లయ్ చేసే కాంట్రాక్టర్ సకాలంలో సప్లయ్ చేసి నాణ్యమైన కూరగాయలు, పండ్లు, గుడ్లు, విద్యార్థులకు అందించే విధంగా చూడాలని లేని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డా. మట్టా దయానంద్, సుజలారాణిలు ఆదేశించారు. నాణ్యమైన బియ్యంను సరఫరా చేయడం లేదని అన్నం మెత్తగా అవుతుందని ఈ విషయాన్ని సివిల్ సప్లయ్ అధికారుల దృష్టికి కూడాతీసుకెళ్లడం జరిగిందని వారు తెలిపారు. తాము ఈసారి పాఠశాల సందర్శనకు వచ్చే సమయానికి నాణ్యమైన ఆహారం, మెనూ ప్రకారం విద్యార్థులకు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ వెంకట రామయ్య, వార్డెన్ సాధిక్‌లకు సూచించారు.

పాఠశాల కమ్ కళాశాలలో విద్యార్థులకు సక్రమంగా అమలు కాని భోజనం, గుడ్లు, పండ్లు, చికెన్ తదితర వివరాల గురించి ప్రిన్సిపల్ వెంకట రామయ్య, వార్డెన్ సాధిక్ దృష్టికి ప్రభాత వార్త శుక్రవారం తీసుకెళ్లగా కాంట్రాక్టర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇలాంటి పాఠశాలలకు, కళాశాలలకు కాంట్రాక్టర్ పద్మనాభరాజు సకాలంలో సప్లయ్ చేయకపోవడం కారణంగా ఈ ఇబ్బందులకు గురవుతున్నామని వారు తెలిపారు.







# సీతారామ ప్రాజెక్టు కు ఈ బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయించాలి...

## నిర్వాసితులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించాలి...

**కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన రూ.687 కోట్లు నిధులు భూసేకరణ నష్టపరిహారంకు కూడా సరిపోవని రాష్ట్ర బడ్జెట్‌ను సవరించి రూ.2వేల కోట్లకు పెంచి సత్వరమే ప్రాజెక్టును పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు శుక్రవారం డిమాండ్ చేశారు.కామేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అధ్యక్షతన జరిగిన కామేపల్లి,కారేపల్లి మండలాల రైతు సదస్సులో పాల్గొని మాట్లాడుతూ....2005 డిసెంబర్ 31న శంకుస్థాపన చేసిన దుమ్ముగూడెం ప్రాజెక్టు ప్రారంభంలోనే రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్‌గా విడిపోయి నష్టం జరిగిందని రుద్రంకోట, పోలవరం ముంపు ప్రాంతంలో ఆంధ్రాకు వెళ్ళడంతో 2014లో కేసీఆర్ ప్రభుత్వం రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ విలీనం చేస్తూ సీతారామ ప్రాజెక్టుగా 2016లో తిరిగి శంకుస్థాపన చేశారన్నారు.గురువారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఖమ్మం జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని సీతారామ ప్రాజక్టు పూర్తి చేసి 4.30 లక్షల ఎకరాల నూతన ఆయకట్టుకు ఇప్పటికే సాగు అవుతున్న 2.5లక్షల ఎకరాల సాగు రాయకట్టుకు స్థిరీకరణ కోసం రూ.2వేల కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరారు.అనంతరం తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు





మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారినప్పుడల్లా డిజైన్‌లు మారుతున్నాయి తప్ప రైతులు జీవితాల్లో మార్పు మాత్రం రావడం లేదని కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ ప్రసంగాల్లో రైతులు కేంద్రంగా ఉపన్యాసాలు ఉన్నాయి... తప్ప నిధులు కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు.సీతారామ ప్రాజెక్టు పాపకొల్లు గుట్టల దగ్గర త్రవ్వకాలు నిలుపుదలైయ్యాయి. దీని వలన కామేపల్లి, కారేపల్లి, రఘునాధపాలెం మండలాలకు సాగునీరు సమీపంలో అందే పరిస్థితి లేదని తక్షణమే ఆగిపోయిన పనులు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.భూ నిర్వాసితులకు ఖమ్మం జిల్లాలో తీరని అన్యాయం జరుగుతుందని సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు 10 లక్షల 50 వేలు ఎకరాకు పరిహారం అందించే అవార్డు ప్రకటించడం చట్ట విరుద్ధమన్నారు.రైతులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం కామేపల్లి,ఏన్కూరు భూ నిర్వాసితులకు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన రూ.680కోట్లు భూ సేకరణకు కూడా సరిపోవని మిగతా పనులు ఏలా చేస్తారని ప్రశ్నించారు.సీతారామ ప్రాజెక్టు సాగునీరు కామేపల్లి, కారేపల్లి మండలాల్లో సాగు భూములు అన్నింటికి అందించాలని, అందుకు అవసరమైన డిజైన్ ఏర్పాటు చేయాలని రైతుల్లో ఉన్న భయాందోళన తొలగించాలని డిమాండ్



చేశారు.ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్,కామేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ టి.చిదంబరరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, సీపీఐ జిల్లా నాయకురాలు ఏపూరి లతాదేవి, కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్ తదితరులు ప్రసంగించారు.ఈ సదస్సులో రైతు సంఘం సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, కారేపల్లి మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం, కార్యదర్శి వజ్జా రామారావు, కామేపల్లి మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, కారేపల్లి సీపీఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, నిర్వాసిత సంఘం నాయకులు బాలాజీ, వెంకన్న, మల్లెంపాటి శ్రీనివాసరావు, లక్ష్మయ్య, ముళ్ళ పండగ కొండయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను వేగవంతంగా నిర్వహించండి...

### ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి...

### అధికారులు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి...

### ఎంపీపీ బానోత్ సునీత, ఎంపిడివో జి.రవీందర్

**కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**

నిత్యం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతంగా నిర్వహించాలని ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ బానోతు సునీతరాందాసు నాయక్, ఎంపీడీవో జి.రవీందర్, తహశీల్దార్ సీహెచ్ సుధాకర్ కోరారు.కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.10 రోజులుగా వర్షాలు కురుస్తున్నందున అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా పారిశుద్ధ్య పనులను గ్రామ గ్రామానా, వాడవాడల్లో యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని కోరారు.అధికారులు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.విధి నిర్వహణలో సమయపాలనలు కూడా కచ్చితంగా పాటించాలన్నారు.గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.అర్హులైన వారికి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ ఫలాలు అందించి ఆదుకోవాలని కోరారు.మండల పరిధిలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారని, సమయపాలనలు పాటించడం లేదని, ఆలస్యంగా విధులకు హాజరై నిర్ణీత సమయాన్ని కంటే ముందుగానే ఇంటి దారి పడుతున్నారని మద్దులపల్లి ఎంపీటీసీ గుగులోత్ గబ్రునాయక్ ఆరోపించారు.ఉపాధ్యాయులు సొంత పనులకు, యూనియన్ పనులకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు.దీంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడంలో ఉపాధ్యాయులు దృష్టి సారించడం లేదని అన్నారు.వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లును కోరారు.తాళ్ళగూడెం, టేకులతండా, పెంజరమడుగు



పంచాయితీలకు సంబంధించిన పంచాయితీ స్పెషలాఫీసర్ విధులకు హాజరు కావడం లేదని, అనారోగ్యం పేరుతో గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని తాళ్ళగూడెం ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య ఆరోపించారు.విధులకు హాజరు కాని ఆ పంచాయితీ స్పెషలాఫీసర్‌ను తొలగించి మరో స్పెషల్ ఆఫీసర్‌ను సత్వరమే నియమించాలని కోరారు.స్పెషల్ ఆఫీసర్ ఇంటికి వెళ్ళి సంతకాలు పెట్టించుకోవాల్సిన దుస్థితి ఆయా పంచాయితీల ప్రజలకు , గ్రామ పంచాయితీ నిర్వాహకులకు ఏర్పడిందని అన్నారు.తక్షణమే అతనిని తప్పించి మరో స్పెషల్ ఆఫీసర్ నియమించి ఇబ్బందులను తొలగించాలని ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో ప్రభాకర్‌రెడ్డిని కోరారు.ఈవిషయమై అనేకసార్లు విన్నవించిన ఫలితం లేకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో ఎంపీడీవో రవీందర్ స్పందిస్తూ విధులకు హాజరు కానీ ఆ పంచాయితీ అధికారిని తొలగించిమరో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టమైన హామీని ఇచ్చారు.కాగా సర్వసభ్య సమావేశం ఆది... అంతము.. వాడి వేడిగా సాగింది.మద్దులపల్లి, తాళ్ళగూడెం ఎంపీటీసీలు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు.తగు



సమాధానాలను రాబట్టారు.మద్దులపల్లి ఎంపీటీసీ గబ్రు నాయక్ ఒకే ఒక్కడు పాత్రను పోషించారు.సర్వసభ్య సమావేశానికి మత్స్య శాఖ, ఎక్సైజ్, ఆర్అండ్‌బి, పిఆర్, ఫారెస్ట్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు గైర్హాజర్ కావడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.మండల ప్రజా పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగుస్తుండటం... ఇదే చివరి సర్వసభ్య సమావేశం కావడంతో పాలకవర్గ సభ్యులు సమావేశంలో చురుకైన పాత్రను పోషించారు.ప్రశ్నలను సంధించారు.కాగా వచ్చే నెల 5న మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోతు సునీత అధ్యక్షతన పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయించారు.ఈ సమావేశంలో కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, వైస్ ఎంపీపీ అజ్మీరా విజయలక్ష్మీరాజునాయక్, డాక్టర్ నెల్లూరి చందన, ఏవో బి.తారాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, మిషన్ భగీరథ ఏఈఈబి.సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ బి.అంజంరాజు, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, మండల పరిషత్ సూపరింటెండెంట్ టీ.నరేందర్, ఎంపీటీసీలు ఏపూరి హేమమాలిని, సునీత, మల్లెంపాటి

## దివ్యాంగులను కించపరిచిన స్మితా సబర్వాల్

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26 :**

దివ్యాంగులను కించపరిచిన ఐఏఎస్ అధికారిని స్మితా సబర్వాల్‌కు తెలంగాణాలో ఎటువంటి బాధ్యతలు అప్పగించవద్దని మణుగూరు మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు మందపాటి హరి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టీవీపీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రముఖ ఐఏఎస్ అధికారిని స్మితా సబర్వాల్ వ్యాఖ్యానించారని అన్నారు. అన్నిశాఖలలో దివ్యాంగులకు సంబంధించిన డెవలప్‌మెంట్ ఆధారపడి ఉంటుందని, ఇలాంటి అధికారిని ఏబాధ్యతల్లో ఉన్నా దివ్యాంగులకు ఏవిధమైన న్యాయం జరగదని అన్నారు. ఇంతవరకు ఆమె వ్యాఖ్యలపై ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సంఘం జి.రమేష్, కార్యదర్శి పి.శైలజ, కోశాధికారి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## గౌడ కులస్తులను ఎస్టీగా గుర్తించాలని మంత్రి పొన్నంకు వినతి పత్రం

**కరకగూడెం,ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు.పినపాక,కరకగూడెం మండలాలకు చెందిన గౌడకులస్తులు శుక్రవారం హైదరాబాదు సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడును కలిసి ఏజెన్సీ గౌడకులస్తుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఏజెన్సీ గౌడును ఎస్టీగా దృవికరించాలని,ఇన్సూరెన్స్ వర్తించడం లేదని కోరారు.ప్రభుత్వం ఏజెన్సీ గౌడకులస్థులను ఆదుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో రావుల రవి,కొంపెల్లి సాంబయ్య,చీకటి రామచంద్రయ్య,బిక్షపతి తధితరులు పాల్గొన్నారు..